# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15, సెప్టెంబర్ 2024 16 పేజీలు


## బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారునపడి తన్నుకున్నారు

### భట్టి విక్రమార్క వార్నింగ్



కరీంనగర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త: బీఆర్ఎస్ నేత కేటీఆర్ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బాధ్యత గల ఎమ్మెల్యేలు బజారునపడి తన్నుకోవడం బాధ కలిగించిందని వ్యాఖ్యానించారు. శనివారం ఉమ్మడి, కరీంనగర్ జిల్లా పర్యటన సందర్భంగా ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీ వ్యవహారంపై ఆయన స్పందించారు. ఎమ్మెల్యేలు రోడ్డెక్కి కొట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం ప్రభుత్వం ఏం చేయాలో అది చేస్తుందని బీఆర్ఎస్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు.

2లో...

## ప్రజా పాలనలో తీసుకునే ప్రతీ నిర్ణయం

# ప్రజల అవసరాల కోసమే





పెద్దపల్లి జిల్లా బ్యూరో / పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో తీసుకునే ప్రతీ నిర్ణయం ప్రజల అవసరాల కోసమేనని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పెద్దపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలతో విస్తృతంగా పర్యటించారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలోని 132కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామంలో 33/11కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, ఎస్ఈ ఎన్‌పిడిసిఎల్ నిర్మాణ పనులకు, పెద్దపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డ్ 33/11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, అమృత్ 2.0 టియుఎఫ్ఐడిసి కింద చేపట్టిన తాగునీటి సరఫరా పనులకు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

2లో...

- ఇచ్చిన మాట ప్రకారం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి ప్రవేశ పెట్టిన బడ్జెట్ మంజూరు
- విద్యుత్ రంగంలో దేశానికి తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- ఇందిరా మహిళా శక్తి కింద మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి
- మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం, పెద్దపల్లికి బైపాస్ రోడ్డు పనులకు సిఎం ఆమోదం
- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- పెద్దపల్లి నియోజకవర్గంలో 80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మారుమూల ప్రాంతాలకు ఐటీ రంగాన్ని విస్తరింపజేస్తాం



మంథనిలో ఐటీ కంపెనీని ప్రారంభించిన మంత్రి శ్రీధర్‌బాబు

2లో...

మంథని – ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ రంగాన్ని రాష్ట్రంలో మారుమూల ప్రాంతాలకు విస్తరింపజేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రానున్న రోజుల్లో ఏఐతో పాటు ఐటీ రంగాన్ని మరింత విస్తరింపజేస్తామని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలో గేట్లాస్‌హబ్‌లో ఆయన ఐటీ సాఫ్ట్‌వేర్ సంస్థను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా మారుమూల ప్రాంతాలకు విస్తరింపచేసే విధంగా ప్రభుత్వ పరంగా కృషిచేస్తున్నామని ఆయన అన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎనీమియా నిర్ధారణ పరీక్షల శిబిరం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

గంభీరావుపేట, ప్రభాతవార్త: గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషకాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు.

2 లో..



## సుక్మా జిల్లాలో భద్రత బలగాలపై

# నక్సలైట్ల ప్రతీకార చర్య

- ఇద్దరు మావోయిస్టులు మృతి..
- భారీ ఎత్తున మందుగుండు సామాగ్రి స్వాధీనం
- దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్న పోలీసు బలగాలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పువ్వర్తిలో పోలీస్ క్యాంపుపై శనివారం రాత్రి తెల్లవారుజామున పెద్ద ఎత్తున తరలివచ్చిన మావోయిస్టులు రాకెట్ లాంచర్లతో మెరుపుదాడి చేసారు.

2 లో..



# ప్రజా పాలనలో తీసుకునే ప్రతీ నిర్ణయం ప్రజల అవసరాల కోసమే





మొదటి పేజి తరువాయి...

అదేవిధంగా మేడారం వద్ద 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కట్కెనపల్లి గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మారం, వెల్గటూర్, గొల్లపల్లి, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లిలో జెండా చౌరస్తా ప్రాంగణంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో, ధర్మారంలో మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించడం జరిగిందని, ప్రజల చిరకాల వాంఛ పత్తిపాక తప్పనిసరిగా నిర్మిస్తామని అన్నారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రాజెక్ట్‌లే ఆధునిక దేవాలయాలు అనే భావించి ఎస్ఆర్ఎస్‌పి ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే పెద్దపల్లి ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు, ఓదెల మండలంలో మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు సైతం ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సకాలంలో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌పై ఉన్న లిఫ్ట్ కోసం అవసరమైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను వెంటనే మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వచి ందని, ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల అవసరాల కోసం మాత్రమే ఉంటుందని అన్నారు. పెద్దపల్లిలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని 30 కోట్ల రూపాయలతో 5 సబ్ స్టేషన్ పనులు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అమృత్ 2.0, టియుఎఫ్ఐడిసి కింద 50 కోట్ల నిధులతో త్రాగునీటి సరఫరా పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రజల బావోద్వేగాలను దృష్టిలో ఉంచుకొని 10వేల కోట్ల రూపాయలతో పెద్దపల్లి జిల్లాలో 800 మెగవాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం మంజూరు చేశామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన 48గంటల వ్యవధిలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామని అన్నారు. ప్రతి నెల మహిళా ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం 400 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగే దశగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాలకు రాబోయే ఐదు సంవత్సరాలలో లక్షల కోట్లు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశామని, పైలెట్ ప్రాజెక్ట్ కింద అక్కడి సమీపంలో మరో 12 ఎకరాల భూమి సేకరించి మహిళల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వం కల్పించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. గత పాలకులు సృష్టించిన అపోహలను పటాపంచలు చేస్తూ రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 2030 నాటికి ఉండే విద్యుత్ డిమాండ్‌ను అంచనా వేస్తూ దాని సాధనకు గ్రీన్ పవర్, సోలార్ పవర్, ఫ్లోటింగ్ సోలార్, పంప్ స్టోరేజ్ ఎనర్జీ మొదలగు రంగాలలో దాదాపు 20వేల మెగవాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగాచర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద కొన్ని గ్రామాలను ఎంపిక చేసి, ఆ గ్రామాలలో రైతుల మోటార్లకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఖర్చులతో సోలార్ పంప్ సెట్లను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. రాష్ట్రంలోని కొన్ని ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసుకొని ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, పవర్ అంశంలో దేవానికి తెలంగాణ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాటడుతూ సబ్ స్టేషన్ల నిర్మాణం, అమృత్ 2.0క్రింద 25 కోట్లతో తాగునీటి సరఫరా పనులు, టియుఎఫ్ఐడిసి కింద 30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మొన్న ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో పనులు ప్రారంభించి, చిట్ట చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రాజెక్ట్ నిర్మిస్తామని అన్నారు. ఓదెల మండలానికి సంబంధించి మానేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం, పెద్దపల్లి బైపాస్ సుల్తానాబాద్ బైపాస్ పనులు చేసేందుకు ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా ఆమోదం తెలిపారని, వీటి పనులు త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు. యువతకు ఉపాధి అందించే దిశగా టాస్క్ రీజనల్ సెంటర్‌ను పెద్దపల్లిలో ఏర్పాటు చేశామని అన్నారు. ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్ల కింద ఈ సంవత్సరం 3500 ఇండ్లు పెద్దపల్లి నియోజక వర్గంలో మంజూరు చేయబోతున్నామని తెలిపారు. రైతు సోదరులకు 2లక్షల రుణ మాఫీ పథకం అమలు చేశామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించి మిగిలిన అర్హులైన రైతులకు కూడా రుణ మాఫీ ఖచ్చితంగా చేయడం జరుగుతుందని అన్నారు. గడిచిన 9 నెలల కాలంలో ఒక్కటి తర్వాత ఒక్కటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చి మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయాలని, అదేవిధంగా పెద్దపల్లిలో బస్సు డిపో మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రిని కోరారు. పెద్దపల్లి నుంచి జమ్మికుంట పోయే రోడ్డు పొత్కపల్లి నుంచి వెళ్లే విధంగా రోడ్డు వేస్తే 14 కిలోమీటర్లు తగ్గుతుందని, దీంతో ఓదెల మండలం, శ్రీరాంపూర్ మండలంలోని రైతులకు చాలా ఉపయోగపడుతుందని, ఆ బ్రిడ్జి త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల ప్రజలకు శాశ్వత సాగునీటి సమస్య పరిష్కరించేందుకు పత్తిపాక రిజర్వాయర్ పనులు చేపట్టి పూర్తి చేయాలని కోరారు. సుల్తానాబాద్‌లో మంజూరు చేసిన భూమిలో ఐటి టవర్ నిర్మాణం చేపట్టాలని కోరారు. పెద్దపల్లి నియోజక వర్గానికి ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు ప్రతిపాదనలు సైతం పరిశీలించాలని ఎమ్మెలే పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎల్లంపల్లి భూనిర్వాసితుల సమస్యల పరిష్కారం దిశగా చెగ్యాం గ్రామంలో 126 ఇండ్లు కొల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం 18 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని అన్నారు. పెండింగ్ భూ నిర్వాసితుల సమస్య ప్రతిపాదనలు కలెక్టర్ ద్వారా తెప్పించుకొని మరో 7 కోట్ల నిధులను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కోరారు. ధర్మారం మండలంలో ఐటిఐ లేదా పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. బొమ్మిరెడ్డి పల్లి గ్రామం వద్ద కొత్తపల్లి కాల్వపెండింగ్ పనులు మరో 7 కోట్ల రూపాయలు మంజూరు చేస్తే పూర్తవుతాయని, దీని వల్ల దాదాపు 10వేల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వారి ఆయ కట్టు స్థిరీకరణ చెందుతుందని, ఈ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, జివి.శ్యాంప్రసాద్ లాల్, ఆర్డీఓలు బి.గంగయ్య, వి.హనుమా నాయక్, మాజీ జడ్పిటిసిలు మినుపాల స్వరూప ప్రకాష్ రావు, బొద్దుల లక్ష్మణ్, యాట దివ్యా రెడ్డి, మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, అన్నయ్య గౌడ్, పట్టణ అధ్యక్షుడు భూషణవేణ సురేష్ గౌడ్, కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, ప్రజాప్రతినిధులు,

# సుక్మా జిల్లాలో భద్రత బలగాలపై నక్సలైట్ల ప్రతీకార చర్య

మొదటి పేజి తరువాయి...

గత ఆరుమాసాలుగా బస్తర్ ఫైటర్లు, డిఆర్జీ, సిఆర్‌పిఎఫ్ స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు అపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యాన్ని జల్లెడ పడుతూ మావోయిస్టులను అంతమొందిస్తుండడంతో ఇప్పటికే పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందారు. దండకారణ్యంలో ప్రతికారజ్వాలతో రగిలిపోతున్న మావోయిస్టులు వ్యూహాత్మకంగా పోలీస్ క్యాంపుపై దాడి చేసినట్లు అధికార వర్గాలు తెలుపుతున్నాయి. మావోయిస్టులు ప్రతికార చర్యగా.. భద్రత బలగాలే లక్ష్యంగా పోలీస్ క్యాంపుపై 20రౌండ్లు కాల్పులు జరిపినట్లుగా పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీస్ భద్రత బలగాలు మావోయిస్టులపై ఎదురుకాల్పులు ప్రారంభించారు. చీకటి కావడంతో ప్రతిఘటించలేక మావోయిస్టులు అడవిలోకి పారిపోయారు. దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. శనివారం తెల్లవారుజామున నుండి అటవి ప్రాంతంలో భద్రత దళాలు అపరేషన్ చేపట్టగా బస్తర్ ఫైటర్లు, డిఆర్జీ పోలీస్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొని మావోయిస్టుల కోసం గాలింపులు చేపట్టారు. ఆ క్షణంలోనే మావోయిస్టులు పోలీస్ బలగాలను చూసి కాల్పులు జరిపారు. మావోయిస్టులకు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయాస్టులు మృతి చెందగా, సంఘటన స్థలంలో పెద్ద ఎత్తున మందుగుండు సామాగ్రిని సా ్వధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజి సుందర్‌రాజన్ తెలిపారు. కాల్పులు జరిగిన స్థలంలో గాలింపు కొనసాగుతుందని పోలీస్ అధికారులు వెల్లడించారు. దండకారణ్యంలోని ఆదివాసీ గిరిజన ప్రాంతాలలో తీవ్ర భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దాడి సంఘటనపై ఇంక పూర్తిగా సమాచారం అందవల్సి ఉందని, బస్తర్ పోలీస్ అధికారులు తెలిపారు.

### మారుమూల ప్రాంతాలకు

# ఐటీ రంగాన్ని విస్తరింపజేస్తాం

మొదటి పేజి తరువాయి...




ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా మారుమూల ప్రాంతాలకు విస్తరింపచేసే విధంగా ప్రభుత్వ పరంగా కృషిచేస్తున్నామని ఆయన అన్నారు. మారుమూల మంథని ప్రాంతంలో ఐటీ సంస్థను నేరు ప్రారంభించుకోవటం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గంలో మరిన్ని ఐటీ కంపెనీలతో పాటు పలు పరిశ్రమలను ఏర్పాటు చేయనున్నామని ఆయన తెలిపారు. ఉద్యోగ ఉపాధి కోసం మంథని ప్రాంత యువకులు ఇతర రాష్ట్రాలకు పట్టణాలకు వెళ్లకుండా వారికి మంథనిలోనే ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెంద్రు రమసురేష్‌రెడ్డి, మాజీ సర ంచ్ ఒడ్నాల శ్రీ/నివాస్, మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ సీపతి బానయ్య, సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిదులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజి తరువాయి...

ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాలు జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాగా శనివారం గంభీరావుపేట మండల పరిధిలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఎనీమియా నిర్ధారణ పరీక్షల ప్రత్యేక శిబిరాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎనీమియా నిర్ధారణట పరీక్షలు చేపడుతున్న తీరును పరిశీలించారు. ముందుగా పరీక్షల కోసం ఎంత మంది వచ్చారో ఆరా తీసి, వివరాలు నమోదు చేసిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పరీక్షలు చేస్తుండగా పరిశీలించారు. స్థానిక పీహెచ్‌సీలో ఎందరికి పరీక్షలు చేశారో కలెక్టర్ వైద్యుడిని అడిగి తెలుసుకున్నారు. 108 మందికి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేశామని పీహెచ్‌సీ వైద్యులు వేణుగోపాల్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు మండల పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతినెల పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తం తక్కువగా ఉన్న వారు మందులు, పండ్లు, డ్రైఫ్రూట్‌లు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పీహెచ్‌సీ ఆవరణలోని ల్యాబ్, మందులగిరి, ఇన్‌పేషెంట్ గదులు, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. ముగ్గురికి డెంగ్యూ పరీక్షలు చేయగా అందరికి నెగిటీవ్ వచ్చినట్లు వైద్యులు కలెక్టర్‌కు వివరించారు. పీహెచ్‌సీ ఆవరణను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్న నేపథ్యంలో ఆస్పత్రికి వస్తున్న అందరికి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. డెంగ్యూ నిర్ధారణ కిట్లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ఏమైన నిర్ధారణ కిట్లు, మందులు అవసరమున్నచో తమ దృష్టికి తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతగల ఎమ్మెల్యేలు బజారునపడి తన్నుకున్నారు

మొదటి పేజి తరువాయి...

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలని ఉపేక్షించమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును కూడా గుంజుకున్నారని మండిపడ్డారు. వాళ్ల మాదిరి తాము ప్రవర్తించడం లేదన్నారు. అప్పుడు తనకు రావాల్సిన పిఏసి చైర్మన్ పదవిని ఇతరులకు ఇచ్చారని భట్టి మండిపడ్డారు. ఆసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు వినిపించాలని తాము కోరుకుంటున్నామని, అందుకే తాము కేసీఆర్ సభకు రావాలని కోరుతున్నామన్నారు. ప్రతిపక్ష నేతలంటే తమకు గౌరవం ఉందన్నారు. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారన్నారు.శాంతి భద్రతలు కాపాడటం తమ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అరెకపూడి గాంధీని కాంగ్రెస్‌లో చేర్చుకుని పిఏసి చైర్మన్ పదవి కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే భట్టి కౌంటర్ ఇచ్చారు.మరోవైపు బీజేపి ఉనికి కోసం రాజకీయ డ్రామాలు ఆడుతోందంటూ ఆయన విమర్శించారు. ఇది ఇలా ఉండగా పెద్దపల్లి జిల్లా నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పెద్దపల్లి 132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. పెద్దపల్లి జిల్లా జులపల్లి మండలం కాచాపూర్‌లో సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రంలో 20వేల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు వస్తాయని ప్రచారం చేశారని మండిపడ్డారు.ఇప్పుడు నాణ్యమైన విద్యుత్‌ను రాష్ట్రంలో సరఫరా చేస్తున్నామన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రూ.లక్ష కూడా రుణమాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు. కానీ 9నెలల్లోనే రూ.2లక్షల రుణమాఫీ చేసిన తమపై విమర్శలు చేస్తారా అంటూ భట్టి ప్రశ్నించారు.అర్హులైన రైతులందరికి రుణమాఫీ అందుతుందన్నారు.

# మార్కెట్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి ఆకస్మిక మృతి..

## నివాళులు అర్పించిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే సత్యనారయణ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. తుమ్మేటి సమ్మిరెడ్డి జనవరి 14, 1965లో టేకుమట్ల మండలం వెన్నంపల్లి గ్రామంలో జన్మించాడు. ఎన్ఎస్‌యూఐ నాయకుడి నుండి ప్రారంభించి, అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఐదుగురు పిసిసి అధ్యక్షులతో పనిచేసారు. సమ్మిరెడ్డికి రాజకీయ గురువు ఎం సత్యనారయణరావు మద్దతుతో జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ బాధ్యతలు చేపట్టారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి 2004 నుండి 2014వరకు చైర్మన్‌గా



కొనసాగారు. ఆయన పనిచేసిన కాలంలోనే వ్యవసాయ మార్కెట్‌కు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు. మార్కెట్‌కు రికార్డు స్థాయిలో ఆదాయం నెలకొల్పడంలో ఆయన కృషి చేసారు. 2018లో ఈటల రాజేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తనకు సమాన గుర్తింపు రాకపోవడంతో బిఆర్ఎస్ పార్టీని వీడి 2023లో సొంత గూడు అయిన కాంగ్రెస్ పార్టీలో చేరారు. గాంధీభవన్‌లో కాం గ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్‌గా సొంతంగా కాం గ్రెస్ వాయిస్ అనే పత్రికను నడిపిస్తున్నారు. తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకాల మృతి పట్ల రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్, కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, యూప్ టివి





అధినేత పాడి ఉదయనందన్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేసారు.

# వెల్గటూర్ ఉమ్మడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,డైరెక్టర్ల ప్రమాణస్వీకారం ధర్మపురి నియోజకవర్గ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో వెల్గటూర్ ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గుండాటి గోపిక జితేంధర్‌రెడ్డి,వైస్‌చైర్మన్ గొల్ల తిరుపతి,మార్కెట్ డైరెక్టర్లు పాత రాజేశం,ధ్యావ మైపాల్‌రెడ్డి,చల్‌పూరి చంద్రమౌళి,హరీష్ బిసవేణి,సింగతి శ్రీనివాస్,సప్ప లింగయ్య,రవి దూడ,కడారి సత్తయ్య,జూపాక ప్రవీణ్,మాచర్ల సంజీవ్,పోలోజు శ్రీనివాస్,పోరెడ్డి శ్రీధర్‌రెడ్డి,ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటిలో ప్రమాణ స్వీకారం జరిగింది.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టాటా ఏసీ

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం ధరూర్ బస్టాండ్ సమీపంలో బైక్‌ను టాటా ఏసి ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి తలకు తీవ్ర గాయమై రక్తస్రావం అవ్వగా స్థానికులు 108కు కాల్‌చేసి జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.గాయాలపాలైన వ్యక్తిని చల్‌గల్ గ్రామానికి చెందిన లక్ష్మణ్‌గా 27 సంవత్సరాలు గుర్తించారు.టాటా ఏసి వాహనం అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.ప్రస్తుతానికి బాధితుని ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం.పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# సంతోషినగర్ యూత్ అధ్వర్యంలో మహాన్నదానం

**చిగురుమామిడి, ప్రభాతవార్త**



చిగురుమామిడి మండల కేంద్రంలో సంతోషి నగర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహ మండపంలో శనివారం రోజున మహాన్నదానం చేశారు. నవరాత్రుల నిర్వహణలో భాగంగా నిలిగొండ అయిలయ్య, చిలకమ్మ దంపతుల ఆధ్వర్యంలో తమ స్వంత ఖర్చులతో ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ అన్నదానంలో దాదాపు అయిదు వందల మంది భక్తులు అన్నదానాన్ని స్వీకరించారు. మండపంలో రోజుకో విధమైన కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో సంతోషి నగర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

## -ఎస్ఐ ప్రమోద్‌కుమార్

**శాయంపేట, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త**

అన్ని దానాల కంటే అన్నదానం మహాగొప్పదని శాయంపేట ఎస్ఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్‌బిఐ కానలీ పత్తిపాక రోడ్డులో గణపతి మంపడం వద్ద గ్రామానికి చెందిన బాసాని పద్మ జయప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ ప్రమోద్‌కుమార్ పాల్గొని ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విఘ్నేష్వర్, యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాటు సారా విక్రయదారునికి భారీగా జరిమనా

### -ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన సకినాల భూమయ్య అనే నాటు సారా విక్రయదారినికి భారీ జరిమనా విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గత యేడాది సెప్టెంబర్ 14 నాటుసారా విక్రయిస్తుండగా, భూమయ్యను సంవత్సర కాలం సారా విక్రయించకుండా, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఆయన తీరు మారకపోవడంతో తిరిగి ఆగష్టు 30న నాటు సారు అమ్ముతుండగా పట్టుకోని, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయడంతో, తహసీల్దార్ విజయప్రకాష్‌రావు రూ.25 వేల జరిమాన విధించినట్లు తెలిపారు. ఆ జరిమనా తమశాఖకు చెల్లించినట్లు తెలిపారు. ఎవరైనా నాటు సారా తయారి, విక్రయాలు చెపట్టిన తమకు సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## కొత్తపేట భక్త మార్కాండేయ ఆలయంలో గణపతి నవరాత్రుల సందర్బంగా అన్న సంతర్పణ

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని కొత్తపేట గ్రామంలో శనివారం రోజున గణపతి నవ రాత్రుల సందర్భంగా శ్రీశివభక్త మార్కండేయ దేవాలయం నందు గణేష్ ఉత్సవాల్లో భాగంగా కొత్తపేటలో జీరెడ్డి అనూష మహేంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నవారు పద్మశాలి సంఘం అధ్యక్షులు పురుషోత్తం,గాజుల నర్సయ్య,దాసరి భీమయ్య,రఘుపతి హన్మండ్లు గాజుల వెంకటేష్ దాసరి, భూమయ్య,గుండేటి,వెంకటేష్ దాసరి,సంతోష్,రవికిరణ్, పద్మశాలి కుల బాంధవులు,గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## మహిళల రక్షణకే షీటీం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**




జగిత్యాల ప్రాంతంలోని ఎస్సీ,ఎస్టీ మహిళా వెల్ఫేర్ హాస్టల్‌లో శనివారం షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీటీం ఎఎస్సై మాట్లాడుతూ మహిళలు రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు.విద్యార్థినిలను వేధింపులకు గురిచేసిన ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో కళాశాలలో బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీటీం పోలీస్ హెల్ప్‌లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయల్ 100కు కాల్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో షీటీం,ఎఎస్సై వాలీబెగ్ మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య,పూజిత,ఉపాధ్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాల వద్ద పూజలు, అన్నదానాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని పలు వినాయక మండపాల

ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర య్యంలో వాసవీ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. శ్రీవేణుగోపాల్‌స్వామి దేవాలయంలో సంస్కృతీ సేవా సమితి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన శ్రీవిద్యాశకిత సహిత హరితప్రాణ గణనాథుడి మండల వద్ద సిద్ధి బుది ్ధ సమేత గణపతి కళ్యాణం నిర్వహించారు. శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో రామ్ యువసేన యూత్, గరడ భాయ్స్ యూత్, విశ్వాస్‌సేన యూత్‌ల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. పట్టణంలో నూతనంగా అవిర్భవించిన జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, కుంకుమపూజలు, అభిషేకార్చనలు, అన ్న ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజానీకం ఉద్యమించాలని సీపీఐ జిల్లా నేత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో 76వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్స వాల సందర్భంగా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో కామ్రేడ్ చిల్వేరి ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ధరలు, దేశ్ముకులు, పెత్తందారులు, పట్వారిలు, నిజాం నవాబ్ నిరంకుశ పాలన అంతం కోసం సెప్టెంబర్ 11నుండి 17వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగిందన్నారు. ఈ పోరాటంలో 5వేల మంది అమరులయ్యారని, 10లక్షల ఎకరాల భూములను పేదలకు పంపిణీ చేయబడ్డదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేతలు చెన్న విశ్వనాథం, ఎండి.మౌలానా, రాంబాబు, ఎన్నం రాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అరుణోదయ డిగ్రీ కళాశాల స్థాపించి 30సంవత్సరాలు పూర్తి చేసుకుందని, జిల్లాలోనే మొట్టమొదటి ప్రైవేట్ డిగ్రీ కళాశాల అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోతని నవీన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీభవాని, సీనియర్ ఉపన్యాసకులు బట్టు హరికృష్ణ, ఉపన్యాసకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, ప్రభాతవార్త




ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి నాయకత్వంలో మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఆకు నర్సింహులు రూ. 42వేల 5వందలు, అడ్డూరి అంజమ్మకు రూ. 60వేలు సీయం సహాయనిధి చెక్కులను అందజేశారు. సహాయనిధి చెక్కు అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్‌లకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కేం జలేందర్, చిట్యాల రాజేష్, నాగరాజు, ఎండి.అన్వర్, సుదబోయిని రాజేష్, కృష్ణ, ప్రేమ్‌సాగర్, భూమేష్, రమేష్, నారాయణ, మంగళి, ఎర్రన్న, శంకర్, హన్మంతు, జాఫర్, గంగాధర్, కొండయ్య, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల సంఘం నేతల అరెస్ట్ అప్రజాస్వామికం

## - తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర పరిధిలో రఘునాథ్‌పల్లి, కరికగూడెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిజ నిర్ధారణకు బస్సులో మూడు బృందాలుగా వెళ్తున్న 16 మందిని తెల్లవారుజామున మణుగూర్ పట్టణ ప్రాంతంలో బస్సులోంచి కిందకు దించి అక్రమంగా నిర్బంధించడాన్ని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, కో కన్వీనర్ గాండ్ల మల్లేశం ఖండించారు. ఎన్నికలకు ముందు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత ఏడవ హామీగా భావ ప్రకటన స్వేచ్ఛను నెలకొల్పుతామని, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌పై అక్కడి వాస్తవ పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్తున్న రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు, సహాయ కార్యదర్శులు తిరుమయ్య, మాదన కుమారస్వామితోపాటు మరో 12 మంది మొత్తం 16 మంది పౌర హక్కుల సంఘం కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి అశ్వాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఖండించారు. బేషరతుగా వారిని విడుదల చేయాలని, ఎన్‌కౌంటర్ నిజానిజాలను పౌర సమాజానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు.



కోరుట్ల వార్త

## హిందీ దీవస్

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దీవస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అంబటి వెంకట్రాజం మాట్లాడుతూ హిందీ భాష నేర్చుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఉపన్యాసం, కవితలు, పద్యాలు వివిధ పోటిల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన విధ్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు ఫసీఒద్దీన్, ఉపాధ్యాయులు లక్ష్మన్, వెంకట సుధీర్, యుగంధర్ రాజు. తిరుపతి, రాంనరేష్, జ్యోతిలక్ష్మి, విద్యార్ధులు, పాల్గొన్నారు.

## శ్రీరామాంనేయ ఆలయంలో కుంకుమ పూజ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని జోగిన్‌పల్లి శ్రీరామాంనేయ స్వామి ఆలయంలో వినాయక నవరాత్రుల్లో భాగంగా కుంకుమ పూజ, పలు పూజలు చేశారు. అదివారం రోజున ఏకామణి పండుగ, అన్నాదాన కార్యక్రమం నిర్వహించునట్లు ఆలయ పూజరి కొండురి వెంకటి తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటిలక్ష్మి, ప్రసాద్, శిరిష, ప్రశాంత్, హరిక, అంజయ్య, విమల, శిరీష, లావణ్య, అనిత, సుధాకర్‌రెడ్డి, టజయంత్, శ్రీకాంత్‌లుపాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో ఎల్‌ఎఫ్‌ఎస్ విద్యార్థులకు మెడల్స్

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

కోరుట్ల కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో పలు విభాగాల్లో పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు మెడల్స్ సాధించారు. అండర్-17 8వందల మీటర్ల రన్నింగ్‌లో రుతిక గోల్డ్‌మెడల్, అండర్-17 డిస్కస్ త్రోలో హరిణి సిల్వర్, అండర్ -14లాంగ్‌జంప్‌లో షణ్ముఖతేజ సిల్వర్ మెడల్ సాధించారు. అండర్-17 కబాడ్డీలో సర్జిత్, లక్ష్మిశివప్రసాద్ జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్ గంగాధర్, పీఈటీలు గౌతమి, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం భీమా సీనియర్ సిటిజెన్లకు ధీమా..!

**రాష్ట్ర కార్యదర్శి సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ హరి అశోక్‌కుమార్**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తాజాగా కేంద్రమంత్రి మండలి ప్రధానమంత్రి మోదీ అధ్యక్షతన సమావేశమై 70 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజెన్లకు పేద,ధనిక తేడా లేకుండా వైద్యం కోసం ప్రత్యేక భీమా కల్పిస్తామని నిర్ణయించడం దేశంలో మరో పెను సామాజిక భరోసాకు నాంది పలికిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో సీనియర్‌సిటిజెన్లకు అనారోగ్య సమస్యలు,భీమా సౌకర్యాలు అనే అంశంపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 50 వేల మందికి కేంద్ర భీమాతో లబ్దిచేకూరు తుందన్నారు.70 ఏళ్లు పైబడిన వారిలో మధుమేహం రక్తపోటు మోకాళ్ల నొప్పులు వంటి వాటితో బాధపడే వారే ఎక్కువ మంది ఉన్నారని పక్షవాతం,గుండె జబ్బులు మూత్ర పిండాల వ్యాధులు,కంటి చూపు లోపం తదితర సమస్యలతో బాధలుపడుతున్నా రన్నారు.దళిత,గిరిజన,బిసి కుటుంబాలతో పాటు అన్ని వర్గాల కుటుంబాలకు కేంద్రం ప్రకటించిన భీమాతో ఆర్థిక భద్రత,అనారోగ్య భారాల నుండి రక్షణ భరోసా కలుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సైతం రూ.10 లక్షల వరకు ఒక్కో కుటుంబంలో వైద్యం కోసం ఖర్చు చేస్తుందని ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం వయోవృద్దుల సంరక్షణ చట్ట పకడ్బందీగా అమలుకు ఆదేశాలు జారీ చేయడం పట్ల తమ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ నాయకులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బోర్డు,ఎన్నారై పాలసీపై ముందడుగు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల గురించి బిసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం జరిగింది.ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు అందుబాటులో ఉన్న గల్ఫ్ ప్రబావిత ప్రాంత ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు నాయకులు గల్ఫ్ వలసల నిపుణులు, అధికారులతో చర్చించడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్బంగా కాంగ్రెస్‌పార్టీ అభయహస్తం ఎలక్షన్ మేనిఫెస్టోలో గల్ఫ్ కార్మికులు ఎన్నారైల సంక్షేమం పేరుతో ఇచ్చిన నాలుగు హామీల అమలుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పొన్నం ప్రభాకర్ అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,డా.మాకునూరి సంజయ్‌కుమార్,కెఆర్ నాగరాజు,డా.ఆర్ భూపతిరెడ్డి,జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్,కార్పొరేషన్ చైర్మన్లు ,గల్ఫ్ వలస కార్మిక నాయకులు పాల్గొన్నారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ముందుగా నాలుగు అంశాలపై ప్రభుత్వం జీవోలు తీయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు 2023 డిసెంబర్ 7 నుంచి గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో గల్ఫ్ కార్మికులు,ఎన్నారైల కోసం ప్రత్యేక ప్రవాసి ప్రజావాణి కౌంటర్ ఏర్పాటు చేయడం.గురుకుల పాఠశాలలో కళాశాలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు అడ్మిషన్లలో ప్రధాన్యత కల్పించాలి.

# గండి వెంకటేశ్వర ఆలయం అభివృద్ధికి విరాళం

సారంగాపూర్,ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో స్వయంభుగా వెలిసిన అటవి ప్రాంతంలో ఉన్న ఆలయం ఇది పురాతనమైన ఆలయం.ఈ ఆలయం అభివృద్ధికి దాతలు,గ్రామస్తులు,అభివృద్ధికి విరాళాలను ఇస్తున్నారు.శనివారం గ్రామ మున్నూరుకాపు కాపు యూత్ ఆధ్వర్యంలో 21116 రూపాయలు అందజేశారు.ఆలయం అభివృద్ధికి ఎల్లవేళలా తోడ్పాటు అందజేస్తామని మున్నూరుకాపు యూత్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు యూత్ అధ్యక్షులు వొడ్నాల రామన్న,యూత్ నాయకులు దీటి రాజు,తులసి,మహేష్,లెక్కల శేఖర్,చక్రపు రాజు,పడాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గణపతుల మండపాల వద్ద విశేష పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పలు గణేష్ మంటపాలలో 108 భోగాలు,కుంకుమ పూజలు,అన్నదానాలు కార్యక్రమాలను ఘనంగా శనివారం నిర్వహించారు.స్నేహ గణేష్ భక్త మండలి బీట్ చౌరస్తా,గణేష్ మంటపం వద్ద సుహాసినిలచే ఘనంగా కుంకుమ పూజలు అన్నదానం నిర్వహించారు.పట్టణంలో వివిధ రూపాలలో నెలకొన్న గణపతుల వద్ద విశేషంగా పూజలు అందుకుంటున్న గణనాథులు ఈ నవరాత్రుల్లో భాగంగా 8వ రోజున గణపతుల వద్ద సుహాసినిలచే కుంకుమ పూజలు నిర్వహించారు.కొన్ని మండపంలో అందరూ భక్తులు బాగుండాలని హోమాలను నిర్వహించారు.అలాగే విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు జరిపారు.

# డిఎస్ఎస్ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద అన్నదానం

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో డిఎస్ఎస్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రోజున మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.డిఎస్ఎస్ యూత్‌కి విగ్రహ దాత పబ్బ మహేశ్వర్ సుచిత్రలను అదే విధంగా అన్నదాతగా నిలిచిన నల్ల నరేష్ వసంత కుటుంబ సభ్యులను డిఎస్ఎస్ యూత్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారి కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించారు.అనంతరం యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి తరువాత వచ్చే శుక్రవారం రోజున మహిళా సోదరి మణులతో వినాయక మండపంలో కుంకుమ పూజ నిర్వహించి తరువాతి రోజు తమలో ఉన్నంత వరకు పదిమందికి నవరాత్రుల్లో అన్నదానం చేస్తుంటామని,అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని యూత్ సభ్యులు అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# మార్కెట్ మాజీ చైర్మన్ మృతి పట్ల వినోద్ కుమార్ దిగ్భ్రాంతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:


జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి గుండెపోటుతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

## జగిత్యాల వార్త



# పైపులు పగిలి కలుషితవుతున్న మిషన్ భగీరథ నీరు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నీరు పైపులు పగిలి వృదాగా పోవడంతో పాటు గృహాలోనికి వచ్చే నీరు కలుషితమవుతున్నాయని పలు సార్లు తెలిపినా గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో యాదవకాలనీ,ఎస్సీ కాలనీలకు త్రాగు నీరందించేందుకు జెడ్పి హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ట్యాంకు వద్ద పైపులు పగిలి గత కొద్ది రోజులుగా నీరు వృధా పోతున్న కొద్ది నీరు కాలనీ వాసులకు అందుతున్న వచ్చే నీరు కలుషితంగా వస్తున్నాయని స్థానిక సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పైపులను మరమ్మత్తులు చేపించి మంచి నీరందించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# ఇంటర్ డిస్టిక్ యోగాసన స్పోర్ట్స్‌కు కెజిఆర్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా నుండి తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ఆదివారం జరుగబోయే ఇంటర్ డిస్ట్రిక్ట్ యోగాసన స్పోర్ట్స్ చాంఫియన్ షిప్ 2024లో మోతె అందుగల కెజిఆర్ స్కూల్ నుండి పాల్గొననున్న విద్యార్థుల భవతారిణి రియాశ్రీ అద్వైత సహస్ర సాయి ప్రణయ్,అభిరాంలను అభినందించిన కరస్పాండెంట్ గంగారెడ్డి ప్రిన్సిపల్ సనత్ వైస్ ప్రిన్సిపల్ శారద తమ పాఠశాల నుండి విద్యార్థులు ఎంపికకావడం పట్ల హర్షించదగ్గ విషయమని స్కూల్ కరస్పాండెంట్ గంగారెడ్డి తెలియజేశారు.

# వెనుగుమట్లలో పారుడు వ్యాధి నివారణ టీకాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



పశు సంవర్ధక శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పారుడు వ్యాధి నివారణ టీకాలలో భాగంగా శనివారం వెనుగుమట్ల గ్రామంలో నిర్వహించి గొర్రెలు మేకలకు వెనుగుమట్ల వెటర్నరీ ఇంచార్జ్ పశువైద్యాధికారి డా.కొమ్మెర మనీషాపటేల్ టీకాలు వేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పిపిఆర్ అనేది వైరస్ వల్ల వచ్చే అంటు వ్యాధి ఇది సోకిన గొర్రెలు,మేకల్లో ముక్కు నుండి,నోటి నుండి స్రావాలు,దగ్గు,పారడం,జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని వ్యాధి సోకిన జీవాలను ఆరోగ్యంగా ఉన్న జీవాల నుండి వేరు చేసి చికిత్స అందించాలని వ్యాధి లక్షణాలను బట్టి వైద్యం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సంధ్య,సిబ్బంది,గొర్ల కాపర్లు రాజయ్య, ఇతరులు పాల్గొన్నారు.

## భీమారం లయన్స్ యూత్ ఆధ్వర్యంలో అనాధ ఆశ్రమంలో అన్నదానం

భీమారం,ప్రభాతవార్త :



ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను పురస్కరించుకొని యూత్ అందరూ ఎంజాయ్ చేస్తారు.రకరకాల పూలు,పండ్లతో వినాయకుడిని తీరుతీరు అలంకారాలతో పూజిస్తుంటారు. అలంకరిస్తుంటారు. నవరాత్రుల తర్వాత వినాయక నిమజ్జనం రోజు డిజె చప్పులు బ్యాండ్ మోతలతో తాగుతూ ఎంజాయ్ చేస్తూ ఉంటారు.కానీ భీమారం బిసి కాలనీలోని లయన్స్ యూత్ సభ్యులు మాత్రం అందుకు బిన్నంగా ఆలోచిస్తూ ప్రతి ఏటా ఏదో కొత్తగా ఆలోచిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలుస్తుంటారు.ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులను పురస్కరించుకొని జగిత్యాలలోని వాల్మీకి అనాథాశ్రమంలో పిల్లలకు ఒకరోజు అన్నదానంకు అయ్యే ఖర్చులు మొత్తం లయన్స్ యూత్ సభ్యులు సమకూరుస్తూ అనాధ పిల్లల ఆకలి తీరుస్తుంటారు.లయన్స్ యూత్ సభ్యులు చేస్తున్న మంచి పనికి భీమారం మండల కేంద్రంలో బిసి కాలనీ మొత్తం వారికి సహాయసహకారాలు అందిస్తుంటారు.లయన్స్ యూత్ అధ్యక్షుడు పరమేష్ మాట్లాడుతూ ఉన్నంతలో మేము మా వంతు బాధ్యతగా పిల్లలకు ఆకలి తీర్చడానికి ప్రతి సంవత్సరం ఒకరోజు అన్నదానానికి అయ్యే ఖర్చును యూత్ నుండి పెడుతుంటామని అలాగే ప్రతి ఒక్కయువత కూడా తాగుతూ,డిజె చప్పులకు బానిస కాకుండా ఏదో విధంగా ఉన్నంతలో పదిమందికి సాయం చేయాలని అన్నారు.

## సిని నిర్మాతగా మారిన జగిత్యాల వాసి తోడేటి శ్రీకాంత్‌గౌడ్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణానికి చెందిన తోడేటి శ్రీకాంత్ గౌడ్ శ్రీవరసిద్ధి వినాయక మూవీస్ సంస్థని స్థాపించి కరెన్సీ నోటు టైటిల్ పోస్టర్‌ని,తెలుగు ఫిలిం యాక్టర్ బాబు మోహన్ గురువారం ఆవిష్కరించారు.బాబు మోహన్ మాట్లాడుతూ ఈ సినిమా బాగా ఆడాలి అని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్మాత డా.తోడేటి శ్రీకాంత్‌గౌడ్,దర్మకులు రేలంగి నరసింహరావు,క్రేజి క్రిష్(కృష్ణతేజ),టి టిడిపి సీనియర్ నాయకులు,కుర్రా మహేష్‌కుమార్‌చౌదరి,టిజెఎస్ శేర్లింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జీ డి.ఇమామ్ హుస్సేన్,టి బిజెపి మైనార్టీ మోర్చా అధికార ప్రతినిధి జూలీ బెన్నాల తెలుగు,వెలుగు ఎడిటర్ అనిల్‌రెడ్డి,రాజేశ్వర్‌రెడ్డి,సురేష్ కుమార్, ప్రభు,విజయచిత్ర ఎడిటర్ గుర్రపు విజయ్‌కుమార్,విజన్ స్టూడియోస్ ఎండి రమేష్ పాల్గొన్నారు.

## సిఎంపిఎఫ్ చిట్టీల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సిఎంపిఎఫ్ చిట్టీలను సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ జిఎం ఆఫీస్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు శనివారం అందజేశారు. అదేవిధంగా ఉద్యోగులకు సంబంధించి వారి గనులకు, డిపార్ట్‌మెంట్‌లకు పంపించి అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డివైపిఎం వంశీధర్, ఉద్యోగులున్నారు.

## వినాయకుని మండపాల వద్ద కుంకుమ పూజలు అన్నప్రసాద వితరణ

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఆర్యవైశ్య సంఘము ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా వినాయకుడి మండపం వద్ద అణ్ణప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు. అలాగే నాంసానిపల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మహిళలు కుంకుమ పూజ నిర్వహించినారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈరవేణి రాజు,ఈరవేణి కుమార్,ఈరవేణి రవి,ఈరవేని సురేష్,నూనె అనిల్,బిసు సంపత్,నూనె అజయ్,గండీకొట కుమార్,ఈరవేని మనోజ్,నూనె కుమార్,ఈరవేణి కుమార్ తదితరులు ఉన్నారు.




## వినాయకునికి ఘనంగా అభిషేకం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు చక్కర అభిషేకము, సువర్ణ పుష్పాభిషేకం వినాయకుడికి ఇష్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి మొక్కులు చెల్లించారు. కార్యక్రమాలు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి గారు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు గారు, చాద చందు గారు, పుల్లూరి జగదీశ్వర్ గారు, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాయలం అధ్యక్షులు చాద సురేష్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్త నవీన్, ఎలగందుల అజయ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి గోపి, దొంతుల సంతోష్ పాల్గొన్నారు.

## తుమ్మేటి మరణం కాంగ్రెస్ కు తీరని లోటు

**- మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెట్ కమిటి చైర్మన్ గా పార్టీ మీడియా సెల్ కన్వీనర్ గా సమ్మిరెడ్డి సమర్థవంతంగా భాధ్యతలను నిర్వర్తించారని ఆయన కొనియాడారు.సమ్మిరెడ్డి రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పోయిందని విద్యార్థి ఆవేదన

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ పోయిందని ఎవరికైనా దొరికితే తన సర్టిఫికేట్ తనకు అందజేయాలని ప్రాదేయ పడుతూ ఓ బాధిత విద్యార్థిని ప్రభాతవార్తకు తన గోడును వెల్లబోసుకుంది. వివరాల్లోకి వెళితే మాలోతు సాత్విక తండ్రి శాములు అనే విద్యార్థిని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో, నాగోల్, హైదరాబాద్‌లో విద్యనభ్యాసించినట్లు గత మార్చి 2024లో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరై (హెచ్‌టిఎన్‌వో.2458267293) పాసైనట్లు కాగా గురువారం కాజీపేట నుండి హనుమకొండకు ఆటోలో ప్రయాణిస్తుండగా అదృష్టవశాత్తు పోయిందని ఎన్ని ప్రయత్నాలు చేసినా తనకు దొరకలేదని దీంతో పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొంది. ఎవరికైన తన సర్టిఫికేట్ తరసాపడితే పోలీస్‌స్టేషన్ ద్వారా అందించాలని వారు పేర్కొన్నారు.

## మద్దుల నారాయణ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటు

**- సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామ మాజీ సర్పంచ్ మద్దుల నారాయణ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, జాతీయ కమిటీ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డిఅన్నారు. శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ తండ్రి కలవేన సమ్మయ్య దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం సిపిఐ పార్టీలో గత శతాబ్ద కాలంగా పని చేసే, పార్టీకి విశేష సేవలు అందించిన కల్వల మాజీ సర్పంచ్ మద్దుల నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెపల్లి మానస్ పాల్గొన్నారు.

# దేశ భద్రత, సమగ్రత, అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**- బిజెపి రాష్ట్ర నాయకుడు చెన్నమనేని వికాస్ రావు**

**- రుద్రంగిలో బిజెపి సభ్యత్వ నమోదు**

రుద్రంగి, ప్రభాతవార్త.

దేశ భద్రత, సమగ్రత, అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపి రాష్ట్ర నాయకుడు చెన్నమనేని వికాస్ రావు అన్నారు. శనివారం రుద్రంగిలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి, ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు నంద్యాడవు వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, బిజెపి రాష్ట్ర నాయకులు చెన్నమనేని వికాస్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం, పిల్లల భవిష్యత్ కోసం బిజెపి పార్టీలో చేరి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ప్రపంచంలోనే భారత్‌ను విశ్వ గురువుగా మార్చే శక్తి కేవలం ప్రధాని మోడీకి మాత్రమే ఉందని అన్నారు. నవ భారత నిర్మాణానికి ప్రతీ ఒక్కరూ బిజెపిలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, పడాల గణేష్, బోయిని రాజు, వేణు, నితిన్, నర్సింగ రావు, శ్రీహరి, గంగాధర్, కిషన్, దశరథం, గణేష్, తరుణ్, యశ్వంత్ తదితరులున్నారు.



## గణేష్ మండపం వద్ద అన్నదానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కాంగ్రెస్ నాయకులు మ్యాకల వర్ల రాములు శనివారం అన్నదానం నిర్వహించారు. 52 కిలోల బియ్యంతో అన్న దానం చేపట్టారు. ఈ సందర్భంగా వర్ల రాములు మాట్లాడుతూ గణేష్ కృపాకటాక్షంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం గౌడ్, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, లింగంపల్లి అజయ్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పోషకాహారాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య**


చందుర్తి, ప్రభాతవార్త.



పోషకాహారాలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వేములవాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సౌందర్య అన్నారు. పోషకాహార వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం చందుర్తి మండల కేంద్రంతోపాటు రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాలలో పోషకాహార వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందివ్వడం జరుగుతుందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషకాహార వారోత్సవాలపై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు చేసి మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శంకరమ్మ, సిహెచ్ఓ శశికళ, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు మంజుల, అనసూర్య, ఆశా కార్యకర్తలు గాయత్రి, లక్ష్మి, రేణుక, లత తదితరులున్నారు.

## ఎన్ఆర్ఐ మోతే రాములుకు సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ మోతే రాములును బిజెపి చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మోతే రాములు మూడు లక్షల 50వేల రూపాయలతో గ్రామానికి వైకుంఠ రథాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. అంతకు ముందు బాడీ ఫ్రీజర్ కూడా అందజేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో జ్యోతిరావుపూలే విగ్రహాల ఏర్పాటుకు కృషి చేశాడని అన్నారు. గ్రామంలో అనేక రకాల సేవలు చేశారని, ఇలాంటి వ్యక్తులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి జనానికి మరిన్ని సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, అంబాల శ్రీకాంత్, చిర్రం తిరుపతి, పోంచెట్టి రాకేష్, కార్యకర్తలున్నారు.

## చందుర్తిలో బిజెపి సభ్యత్వ నమోదు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శనివారం ఇన్‌ఛార్జిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొక్కు దేవేందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త గడప గడపకు వెళ్లి బిజెపి పార్టీ విధి విధానాలను తెలియజేస్తూ పెద్ద సంఖ్యలో సభ్యత్వం నమోదు చేయించాలని, నరేంద్ర మోడీ దేశ శ్రేయస్సుకై చేస్తున్న కార్యక్రమాలను ప్రజలందరికీ వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, సభ్యత్వ నమోదు కార్యక్రమ చందుర్తి ఇన్‌ఛార్జిలు చిర్రం తిరుపతి, పెరుక గంగరాజు, అంబాల శ్రీకాంత్, కార్యకర్తలున్నారు.

## బీసీ కులగణనపై కోర్టు తీర్పును అమలు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:


ఎన్నో ఉద్యమాల ఫలితంగా ఇటీవల తెలంగాణ హైకోర్టు బీసీ జనగణనపై వచ్చిన తీర్పును అనుసరి తెలంగాణ ప్రభుత్వం మూడు నెలలోపు సమగ్ర కుల జనగణన జరిపి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆల్ ఇండియా బీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం కుమార్‌పల్లిలో ఆల్ఇండియా ఓబీసీ జాక్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన చిక్కులు లేని విధంగా సమగ్ర కుల జనగణన జరిపి బీసీలకు న్యాయం చేయాలని 50 శాతం సీలింగ్ విధానాన్ని అధిగమించే విధంగా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అన్నారు.




## చిన్నారికి 'పుడమికి పచ్చహారం' పురస్కారం

**-ఏకే తెలుగు మీడియా ముంబాయి వారి అందజేత**

కోనరావుపేట, ప్రభాతవార్త:




కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల బ్లెస్సీ అనే చిన్నారికి 'పుడమికి పచ్చహారం' పురస్కారం దక్కింది. ఏకే తెలుగు మీడియా ముంబాయి ఈ పురస్కారానికి ఎంపిక చేసి, ఆన్‌లైన్‌లో ప్రశంసా పత్రాన్ని పంపిణీ చేశారు. బ్లెస్సీ చిన్నవయస్సు నుంచే తండ్రి ప్రకృప్రకాష్ ఆశయాలను అంది పుచ్చుకోని, చెట్ల ఉన్న కింద పడి ఉన్న విత్తనాలను సేకరించి, వాటిని అటవీ ప్రాంతంలో డ్రోన్‌ల సహాయంతో చల్లుతుందేది. చిన్న వయస్సు నుంచే పర్యవరణ ప్రేమికురాలుగా మారిన బ్లెస్సీకి ఈ పురస్కారం అందజేయడం జరిగిందనీ నిర్వహకులు కంటె శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ పురస్కారం అందడంతో బ్లెస్సీ మరింతా తనపై బాధ్యత పేరిగిందనీ, భవిష్యత్తులో మరింత పర్యవరణ పరిరక్షణకు తనవంతు కృషి చేస్తామన్నారు.

## నిరుపేదలకు అన్న ప్రసాదం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త !



దరణి స్వచ్ఛంద సంస్థ ద్వారా సేకరించిన అన్న ప్రసాదం నిరుపేదలకు పంపిణీ చేశారు. తంగళపల్లి మండల కేంద్రంలో ఓల్డ్ అడ్డా ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి వినాయక అన్న ప్రసాదాన్ని సంస్థ నిర్వాహకురాలు వింద్యరాణి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని ఇందిరానగర్‌లో నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనకరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక కుంకుమార్చన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గంభీరావుపేట మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సామూహిక కుంకుమార్చన వైభవంగా జరిగింది. గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారధిశర్మ వినాయకునికి ప్రత్యేక పూజలు చేయగా పెద్ద ఎత్తున మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలో పాల్గొని స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముత్యాల రాజిరెడ్డి, ఉపాధ్యక్షుడు చల్ల చెన్నారెడ్డి, విజేందర్‌రెడ్డి, నేవూరి రాజు, కమలాకర్‌రెడ్డి, రామిరెడ్డి, ముత్యాల సుధాకర్‌రెడ్డి, పోచిరెడ్డి, కామిడి సదాశివరెడ్డి, కోటయ్యగారి సంతోష్‌రెడ్డి, చందుపట్ల రాజిరెడ్డి, లింగారెడ్డిలతో పాటు సంఘ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్బంధ పాలనకు నిదర్శనమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం

## మంత్రులు గ్రామాల్లో తిరగాలంటే భయమేసి ముందస్తు అరెస్ట్‌లు

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

నిర్బంధ పాలనకు నిదర్శనంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, మంత్రులు గ్రామాల్లో తిరగాలంటే భయమేసి ముందస్తు బిఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్ట్‌లు చేస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో దాసరి ఉష నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అత్యంత దౌర్భాగ్యంగా, రాజ్యాంగానికి వ్యతిరేకంగా కొనసాగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొమ్ములు తిరిగి నాయకులు సైతం పెద్దపల్లి నియోజక వర్గంలో తిరగాలంటే భయం వేసి ఒక ఆడ బిడ్డను హౌస్ అరెస్ట్ చేయడం అనేది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. ఒక ఎస్సీ నియోజక వర్గంలో గెలిచిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఎంత మందికి రుణాలు మంజూరు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేడు ఈ అసమర్థుల పాలనలో విద్యా వ్యవస్థ విచ్చినమైందని అన్నారు. దాపరి ఉష మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల పాలన మాటలకు ఎక్కువ చేతలకు తక్కువగా కొనసాగుతుందని, ఒక ఆడ బిడ్డ అయిన తనను హౌస్ అరెస్ట్ చేయడమే దీనికి నిదర్శనమని అన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ నాయకులను అడ్డుకుంటామని, వారి పర్యటనలకు ఆటంకం కలిగిస్తామని ఎలాంటి హెచ్చరికలు చేయకుండానే ఇలా అరెస్ట్‌లు చేయడం ఏంటని మండిపడ్డారు. రాష్ట్రంలోకాంగ్రెస్ నాయకులకు రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకుల నీడను చూస్తే భయపడే రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులున్నారు.

# తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాగా ఏర్పడి,జిల్లా కేంద్రం జగిత్యాల పట్టణం శరవేగంగా విస్తరిస్తున్న సందర్భంగా జగిత్యాల అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరగా సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం,మెట్టబట్టి,తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ పాఠశాల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం శుక్రవారం రోజున ఎంపిపిఎస్ బీర్‌పూర్ పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్‌హెచ్‌ఎంగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఎం.రమాదేవి,భోగ నాగరాణి టీచర్లు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలకు ప్రతిఫలంగా అవార్డులు రావడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.అవార్డు గ్రహీతలకు ఘనంగా సన్మానం చేసి ప్రోత్సహించి అభినందించారు.అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం రోజున విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రాన్ని చిత్రలేఖనం పోటీని నిర్వహించారు.ఇందులో ప్రతిభావంతులైన విద్యార్థులకు మినీ ఇంగ్లీష్ డిక్షనరీలను ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విద్యార్థులకు అందజేశారు.మట్టి వినాయకులను తయారు చేసి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎం.రమేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలపెల్లిలో గొర్రెల,మేకల సర్వే

**జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :**

పశువైద్య పశు సంవర్థక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో భారత పశుదాన్ యాప్ ద్వారా గొర్రెల మేకల సర్వే చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామంలో శనివారం వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ గొర్రెల మేకల వివరాలను సర్వే చేసి యాదవ రైతు సమాచారంతో పాటు గొర్రెపొట్టేలు చెవిపోగుతో సహా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.గ్రామంలో మొత్తం 16 మంది యాదవ రైతుల 2084 గొర్రెలు,324 మేకలు ఉన్నట్లు గుర్తించారు.గొల్లకురుమ యాదవ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గణనాథునికి పంచామృత అభిషేకాలు



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం రూరల్ గ్రామమైన పొలాస సహస్ర లింగాల ఆలయంలో 8వ రోజు పురస్కరించుకొని గణనాథునికి పంచామృత అభిషేకాలు కుంకుమ పూజ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం తీర్థ ప్రసాదాలు ఆశీర్వాదం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నలమాస గంగాధర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టాటా ఏసీ



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :**

జగిత్యాల మండలం ధరూర్ బస్టాండ్ సమీపంలో బైక్‌ను టాటా ఏసి ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తి తలకు తీవ్ర గాయమై రక్తస్రావం అవ్వగా స్థానికులు 108కు కాల్‌చేసి జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.గాయాలపాలైన వ్యక్తిని చల్‌గల్ గ్రామానికి చెందిన లక్ష్మణ్‌గా 27 సంవత్సరాలు గుర్తించారు.టాటా ఏసి వాహనం అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.ప్రస్తుతానికి బాధితుని ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం.పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# మాజీ జెడ్పిటిసి మనోహర్‌రెడ్డికి పితృవియోగం

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

**సారంగాపూర్,ప్రభాతవార్త :**

మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యుడు మేడిపల్లి మనోహర్‌రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రెడ్డి,దేవారెడ్డి తండ్రి రాజా మల్లారెడ్డి అనారోగ్యంతో శుక్రవారం కన్ను మూశారు.విషయం తెలుసుకొని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్వయంగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారికి ఆ భగవంతుడు తోడుగా ఉండాలని కోరారు.ఆయనతో పాటు నాయకులు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# హోంగార్డు నుంచి ఉన్నతాధికారులను అభినందించిన సిపి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

హోంగార్డు నుంచి ఉన్నతాధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ శనివారం అభినందించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల పరిధిలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ వంశీ, ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన సందర్భంగా వారి పర్యటనకు భద్రతపరమైన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై నిఘా, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలు, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పలు ప్రాంతాల నుంచి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన బందోబస్తు చర్యలు నిర్వహించి పోలీస్ సిబ్బందికి, అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అభినందించారు.

# ఘనంగా కుంకుమార్చన దిపోత్సవం పూజ

**బీర్‌పూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో పద్మశాలి సేవా సంఘంలో కుంకుమార్చన,దీపోత్సవం పూజ కార్యక్రమాలు మధుకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గణనాథున్ని పూజించుకొని అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం తర్వాత దీపోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దాతలుగా గుడ్ల సత్యనారాయణ,వనితదంపతులు సహకరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ లియో క్లబ్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స అవగాహన శిబిరం

**-ప్రాణాలను నిలిపే సరళ టెక్నిక్ ప్రథమ చికిత్స: డాక్టర్ లతీష్ రెడ్డి**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

అనుకోని దుర్ఘటన, ప్రమాదం జరిగినపుడు ఆ వ్యక్తి ప్రాణాలను నిలపడానికి ఆసుపత్రికి చేర్చే క్రమంలో సత్వరమే చేయాల్సిన ఉపశమన చర్య ప్రథమ చికిత్స అని డాక్టర్ లతీష్ రెడ్డి అన్నారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినం సందర్భంగా లియో క్లబ్ ఆఫ్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స అవగాహన సమావేశంలో డాక్టర్ లతీష్ రెడ్డి మాట్లాడుతూ.. గుండె సడెన్‌గా ఆగినపుడు చేయాల్సిన సీపీఆర్ లేదా కార్డియోపల్మోనరీ రిసెసిటేషన్ ప్రక్రియ ప్రాధాన్యన్ని, చేసే పద్ధతిని ప్రయోగపూర్వకంగా చేయడం అందరూ నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. పాము కాటు, శరీరం కాలిపోవడం, కుక్క కాటు, గాయాలు కావడం, ముక్కు నుంచి రక్తం కారడం, కరెంటు షాక్ తగలడం లాంటి సందర్భాల్లో చేయాల్సిన ప్రథమ చికిత్స విధానాలను ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాలని, దీని ద్వారా తమ జీవితకాలంలో మరొక ప్రాణాలు కాపాడవచ్చని పేర్కొన్నారు. అల్ఫోర్స్ కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ లేదా డిగ్రీ స్థాయిలో ప్రథమ చికిత్సలోని మౌళిక అంశాలను పాఠ్యాంశంగా చేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా లియో క్లబ్ సభ్యురాళ్లు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ లతీష్ రెడ్డి సరళ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోశాతవాహన లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ ఎం.సత్యనారాయణ రావు, లయన్ పి.సురేందర్, లయన్ ఎం.మహెందర్‌లతో పాటు లియో కనక్ ముందడా, లియో ముస్కాన్ ఫాతిమా, రెనీ ఆసుపత్రి పాలానాధికారి లయన్ ఎం.అరవింద్, ఆసుపత్రి సీఈఓ పవన్, హాస్పటల్ సిబ్బంది, 180 మంది లియో సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పారమిత పాఠశాల విద్యార్థులు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో తెలంగాణ యోగా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే 22వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సిహెచ్.శ్లోకశ్రీ, కె.అవిజ్ఞ, జి.శ్రీహిత ప్రతిభ కనబరచి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ వారు అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన యోగా పోటీలలో పారమిత విద్యార్థులు అండర్ 10 విభాగంలో 4వ తరగతి చదువుతున్న జి.శ్రీహిత ప్రథమ స్థానం, అండర్ 12 విభాగంలో 6వ తరగతి చదువతున్న శ్లోకశ్రీ 10 రకాల ఆసనాలు వేసి ప్రథమ స్థానం సంపాదించగా, 6వ తరగతి చదువుతున్న అవిజ్ఞ ఆర్టిస్టిక్ సింగిల్ విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శోకశ్రీ, అవిజ్ఞ, యోగా మాస్టర్ కె.రాజశేఖర్‌లను పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు, పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేశ్, అనుకర్ రావు, వినోదరావు, టిఎస్‌వి రమణ, హనుమంతరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు అభినందించారు.

# ఆర్విన్‌ట్రీలో హిందీ దివస్ ఉత్సవాలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ వాసుదేవకాలనీలోని ఆర్విన్‌ట్రీ పాఠశాలలో హిందీ దివస్ ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. హిందీని భారతదేశ అధికార భాషగా గుర్తించినందుకు చిహ్నంగా ప్రతి ఏటా సెప్టెంబర్ 14వ తేదీన హిందీ దివస్ ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీలో కవితా పఠనం, హిందీ నాటకం, కథా కథనాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. హిందీ భాషా ప్రావీణ్యాన్ని గురించి చక్కగా వివరించారు. హిందీ భాషోపాధ్యాయులు షబ్బీర్, సులక్షణ, హేమ ఉపన్యాసం ద్వారా హిందీ భాష ప్రాశస్త్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బి.విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ జాయిస్, కోఆర్డినేటర్స్, ఎడ్యుకేటర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి బాధాకరం

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సమ్మిరెడ్డి ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకుడి నుంచి సుదీర్ఘకాలం పనిచేస్తూ కాంగ్రెస్‌లో అంచలంచెలుగా ఎదిగారని, ఆయన మృతి పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు తీరని లోటు అని చెప్పారు. సమ్మిరెడ్డి మృతి పట్ల వెలిచాల రాజేందర్ రావు ప్రగాఢ సంతాపం తెలియ జేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. సమ్మిరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ మనోధైర్యం కల్పించాలని, ఆ దేవుడికి ప్రార్థిస్తున్నట్లు వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో వాటర్ గేట్‌వాల్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో గత కొంత కాలంగా ప్రధాన రహదారి రోడ్డుకు మధ్యలో గేట్‌వాల్ ఉండటం వలన తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. నవాబుపేట నుండి కోహెడ, శనిగరం వరకు వాహనదారులు ఈ దారి గుండ వెళుతున్నారు. అయితే ఒక్కోసారి పొద్దంతా కూడా ఈ గేట్ వాల్ తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక రాత్రి సమయాల్లో అయితే ఈ రోడ్డు గురించి అంతగా తెలియని వాళ్ళు బోర్లా పడుతున్నారు. అప్పటి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు మధ్యలో ఉన్న వాటర్ గేట్‌వాల్ ను అలానే ఉంచడం నేటి ప్రమాదాలకు కారణం అవుతుంది. నవాబుపేట గ్రామ పంచాయితీ అధికారులు, నాటి, నేటి ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పట్టించుకోక పోవడం గమనార్హం. మనుషులు చనిపోతే గానే సమస్యను పట్టించుకోరా ? అంటూ నవాబు పేట గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి వెంటనే గేట్‌వాల్ రోడ్డుకు పక్కకు మార్చ వల్సిం దిగా గ్రామ స్థులు కోరుతున్నారు.





# కరీంనగర్ వార్త

## అచీవర్స్ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:





కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో హిందీ దివస్ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీలో తమ భాషా నైపుణ్యాన్ని పాటలు, ఉపన్యాసాల ద్వారా వ్యక్తపరిచారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి మాట్లాడుతూ.. హిందీ భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భగవతిలో హిందీ భాషా దినోత్సవం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ భగవతి పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా హిందీ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని విద్యార్థులు హిందీ భాషా శైలిలో కొనసాగించారు. కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులు హిందీ వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా, తొమ్మిదవ తరగతి విద్యార్థులు, 8వ తరగతి విద్యార్థులు హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను, దాని యొక్క లిపి గొప్పతనాన్ని చాలా చక్కగా వివరించగా, హిందీ పాటలతో అలరింపజేశారు. ఉపాధ్యాయులు కూడా చాలా చక్కగా హిందీ భాష యొక్క విశిష్టతను తెలియజేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. హిందీ కేవలం చదువుల స్థాయి వరకే కాకుండా అన్ని వేళలా హిందీ భారతీయులకు అవసరమేనని, దీనితో భారతీయ ఏకత్వం సాధ్యమవుతుందని తెలియజేశారు. అందరికీ హిందీ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## 4లక్షలకు పైగా ఓటర్లతో మ్యాప్ ఓటర్ల జాబితా విడుదల

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లాలో పంచాయతీ రాజ్ ఓటర్ల మ్యాప్ జాబితా కన్ఫామ్ లిస్ట్‌లో 4లక్షలకు పైగా ఓటర్ల మ్యాప్ చేయబడ్డారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 269 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 2లక్షల వెయ్యి 164 మంది పురుష ఓటర్లు, 2లక్షల 6వేల 881 మహిళా ఓటర్లు, లక్షల 6వేల 881 మహిళా ఓటర్లు, 13 మంది ఇతర ఓటర్లు, మొత్తం 4లక్షల 8వేల 58 మంది ఓటర్లు మ్యాప్ చేయబడ్డారని తెలిపారు.

# గణపతి దేవుని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలి







- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** గణపతి దేవుని ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అదేవిధంగా వినాయకుని నిమజ్జన వేడుకలను సామరస్యంతో జరుపుకోవాలని రాష్ట్ర ఐటీ మం త్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునితో పాటు పట్టణలోని పలు గణపతి విగ్రహాలను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో అనేక ప్రాముఖ్యమైన దేవాలయాలు ఉన్నాయని ఇక్కడ గణపతి నవరాత్రి ఉత్సవాతు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. గణపతి దేవుని ఆశీస్సులు తనతో పాటు నియోజకవర్గంలోని అందరికి ఉండాలని ఆయన అన్నారు. వినాయక నవరాత్రి వేడుకలు ఎంత ప్రాముక్యంగా జరుపుకున్నారో నిమజ్జన వేడుకలు కూడ సంతోషంగా జరుపుకోవాలని అధికారులకు, పోలీసులకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కొమురోజు చంద్రమోహన్, కార్యదర్శి పెండ్యాల రాంకుమార్, ఉపాధ్యక్షుడు ఒల్లాల ఆశోక్, ఆర్తిక కార్యదర్శి సిరిపురం రమేష్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌న్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర వికె రవి, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక, రేపాల ఉమాదేవి, కొమురోజు శ్రీనివాస్, కజ్జం శంకర్, ఒల్లాల వెంకన్న, కొమురోజు మదూకర్, కొమురోజు వేణు, సురేష్, సుమన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# లంబోధరునికి విశేష పూజలు

**- బట్టివాడ గణపతికి 108 నైవేద్యాలు - అశోక్‌నగర్ గణపతి వద్ద గణపతి హోమం**
**- మైసమ్మగడ్డలో డిఎస్పీ రఘుచందర్ పూజలు - పలు మండలాల్లో అన్న ప్రసాదం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నెలకొల్పిన అన్ని మండపాల్లో లంబోధరునికి విశేష పూజలు చేస్తూ నిర్వాహకులు భక్తిభావాన్ని చాటుకుంటున్నారు. మండపాల వద్ద అటవిడుపు కోసం మహిళలు కోలాటాలతో నృత్యాలు, ఒగ్గు కథలు, పిల్లల డ్యాన్సులు చేయడంతో పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లోని గణపతి వద్ద గణపతిహోమం, బట్టివాడ గణపతికి మహిళలు 108 రకాల నైవేద్యాలు సమర్పించగా నిర్వహకులు చిట్ల అంజన్న, పోలు కిషన్, సిద్దం రాజశేఖర్, నవీన్, గంగారాం బండారి చిన్న మల్లయ్య, చిట్ల అశోక్ తదితరులు ప్రత్యేక పూజలు చేయగా మహిళలు కోలాటం ఆడారు. పూజారి చంద్రశేఖర్ శర్మ లంబోధరునికి భోగాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, వినూత్నరెడ్డిలు దర్శించుకున్నారు. విద్యానగర్ మైసమ్మగడ్డలో నెలకొల్పిన లంబోధరునికి జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, జగిత్యాల పట్టణ సిఐ వేణుగోపాల్, కొండా లక్ష్మణ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా పోలీస్ అధికారులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయగా డిఎస్పీ, సిఐలు ప్రారంభించారు. దేవిశ్రీ గార్డెన్స్ లో వినాయకుడికి నిర్వాహకులు పెండెం గంగారాం, పెండెం మహేందర్, ప్రవీణ్, రమేష్ తదితరులు జగిత్యాల జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్దార్ సత్రంలోని గణపతి వద్ద మహిళలు కుంకుమ పూజలు చేయగా వైశ్య సంఘం అధ్యక్షులు వూటూరి నవీన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం చేశారు.



# విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో శనివారం రోజున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 132/33 విద్యుత్ ఉపకేంద్రం 12 ఎకరాల భూమిలో 20 కోట్ల నిధులతో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్షతో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కన్ సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చీఫ్ ఇంజనీర్ జై పాపారావు, ఎస్ఈ, ఓఎంసి శ్రీనివాస్, ఎస్ఈ సివిల్ టీవీ రావు, ఈఈ కన్స్ట్రక్షన్ కె. హనుమయ్య, ఏడి గజేందర్, డిఈలు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నేతన్నలకు శాశ్వత ఉపాధికి అవకాశాలు

**- 8 కోట్ల మీటర్ల నాణ్యమైన బట్టతో చీరల ఆర్డర్లు**
**- పద్మశాలీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**
**- నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్ రెడ్డి**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:** ఎవరు ఊహించని విదంగా నేతన్నలకు శాశ్వత ఉపాది కల్పించాలనే లక్ష్యంతో సిఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి వెల్లడించారు. శనివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులకు పెట్టిన బకాయిలను సైతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. నేతన్నలకు ఉపాది కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు వారికి శాశ్వతంగా పని కల్పించే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్నల కోసం 8 కోట్ల మీటర్ల బట్టతో చీరలకు ప్రభుత్వం నుంచి ఆర్డర్లు ఇస్తామని సిఎం ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. నేతన్నలు సిరిసిల్లలో అనేక అద్భుతాలు సృష్టిస్తున్నారని ఆధునిక యంత్రాలు తెచ్చి వారికి చేతినిండా పని కల్పిస్తామన్నారు. సిరిసిల్లలో పద్మశాలీలకు మొదటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాలు అండగా ఉన్నాయని వారికి లబ్ది జరిగిందంటే కేవలం కాంగ్రెస్‌తోనేనని పెర్కోన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అంత్యోదయ కార్డులను బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందని కుటిల నీతితో విద్యుత్ సబ్సీడిని కూడ తీసివేసిందని ఆరోపించారు. సిరిసిల్లలో యారన్ బ్యాంకును ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన చీరలు దిష్టిబొమ్మలకు వాడుకున్నారని తమ ప్రభుత్వం నాణ్యతో కూడిన చీరలను సంవత్సరానికి రెండు ఇవ్వడం జరుగుతుందన్నారు. డిల్లీలో మకాం వేసిన కెటిఆర్, హరీష్‌రావులు కవిత బెయిల్ కోసం చేయని ప్రయత్నం లేదని తెలిపారు. కవితకు బెయిల్ వచ్చినంత మాత్రాన నిర్దోషిగా కోర్టు నిర్దారించలేదన్నారు. అరికపూడి గాందీ ఇప్పటికీ బిఆర్ఎస్‌లోనే ఉన్నారని ఆయనకు పిఏసి పదవి ఇస్తే ఆ నాయకులు జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పంతో తాము ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు, అన్నల్‌దాస్ బాను, తాటిపాముల దామోదర్, వంతడుపుల రాము పాల్గొన్నారు.







## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా హర్జిత్ కౌర్
## పన్నెండు సంవత్సరాల తర్వాత బదిలీలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో గల మోడల్ స్కూల్ కొత్త ప్రిన్సిపాల్‌గా బెజ్జంకి మండల మోడల్ స్కూల్ నుండి బదిలీపై వచ్చిన హర్జిత్ కౌర్ శనివారం రోజున విధుల్లో చేరి ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ గత పన్నెండు సంవత్సరాలుగా ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కొడిమ్యాల శ్రీనివాస్ బదిలీపై ఎలగంధుల మోడల్ స్కూల్‌కు వెళ్ళారు. ప్రిన్సిపాల్‌తో బాటుగా ఇక్కడ పనిచేసిన అధ్యాపక బృందం అందరూ కూడా వివిధ మోడల్ స్కూళ్ళకు బదిలీపై వెళ్ళగా, ఇతర మండలాల నుండి పూర్తిగా కొత్త అధ్యాపక బృందం వచ్చినట్లు తెలిసింది. శనివారం రోజున చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌కు బదిలీపై వచ్చిన వారందరు జాయిన్ అయినట్లు ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు. శని, ఆది, సోమవారం మూడు రోజుల పాటు సెలువు దినాలు కావడంతో అధ్యాపకుల బదిలీల పర్వం గురించి విద్యార్థులకు తెలియకపోవడం ఆశ్చర్యానికి గురయ్యే అవకాశం ఉన్నది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం అయి మూడు నెలలు దాటిన తరువాత బదిలలు కావడం వలన విద్యార్థులకు సిలబస్ పరంగా ఇబ్బందులు పడే ఆవకాశం లేకపోలేదు. విద్యా సంవత్సరానికి ప్రారంభానికి ముందే బదిలీలు చేస్తే బాగుండేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పన్నెండు సంవత్సరాల పాటు తనకు, మోడల్ స్కూల్ అభివృద్ధికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామస్థులకు, విద్యార్థులు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి, విద్యాకమిటీకి ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



## పంచాయితీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులుగా గోదారి అజయ్

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల రేకొండ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గోదారి అజయ్ తెలంగాణ పంచాయితీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా భూక్య రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సుస్మితరెడ్డి, ట్రెజరర్‌గా అబ్దుల్ వహీజ్, ఉపాధ్యక్షులగా పవన్‌సాయి, మధుమితరెడ్డి, వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా రాకేష్, చవన్‌లాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మీసా మల్లికార్జున్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున కరీంనగర్ టీఎన్జీవో భవనంలో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మినారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇట్టి ఎన్నికలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం చిగురుమామిడి మండల పంచాయితీ కార్యదర్శుల సంఘ అసోసియేషన్ అధ్యక్షులుగా గోదారి అజయ్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. తన ఎన్నికకు సహకరించిన పంచాయితీ కార్యదర్శులకు అజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారాలకు అందరికి అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల పంచాయితీ కార్యదర్శులు, ప్రత్యేకంగా చిగురుమామిడి మండల పంచాయితీ కార్యదర్శులు అజయ్‌ను అభినందించారు.



# ఈ ఇళ్లకు గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా..?

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలోని 870 సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూముల్లో ఇల్లు నిర్మించుకున్న ఇంటి యజమానులకు ఇంటి నివేషణ పత్రాలు గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నాయా లేదా అనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. గత ఎన్నో ఏళ్లుగా ఇల్లు నిర్మించుకొని ప్రభుత్వం అందించే విద్యుత్ వినియోగం మిషన్ కాకతీయ ద్వారా నీటి సరఫరా సీసీ రోడ్లు లాంటి అన్ని సౌకర్యాలు అనుభవిస్తున్న కొందరికి గ్రామపంచాయితీ అనుమతులు భూమి పత్రాలు లేకుండా అక్రమంగా ఇల్లు నిర్మించుకొని ఇంటి పన్ను నల్ల బిల్లు కట్టక గ్రామపంచాయితీ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు వీరి వద్ద డబ్బులు తీసుకొని అనుమతులు ఇస్తామని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేర గతంలో కొంతమందికి ఇంటి నివేషణ స్థలాలు ఇచ్చిన కొందరు ఇల్లు నిర్మించుకోకపోవడంతో ఆ స్థలాలను కొంతమంది అక్రమించుకుని దర్జాగా అనుభవిస్తున్నారా బీడీ కార్మికులకు కేటాయించిన స్థలాలను కూడా కొంతమంది అమ్ముకొని ఇదే సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని అక్రమించుకున్నట్లు విశ్వాసనీయ సమాచారం అధికారులు ఇప్పటికైనా ఇంటి నివేశన స్థలాలు ఉన్నాయా ఇల్లు నిర్మించుకోవడానికి గ్రామపంచాయతీ అను మతులు ఉన్నాయా అని విచరణ చేసి ఇల్లులేని నిరుపేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సిపిఐ, ఎఐటియుసిలను విచ్ఛిన్నం చేసే కుట్రలను ఖండిస్తున్నాం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పేరుతో అవివేకమైన వార్తలు రాస్తూ, మేధావిలా చలామణి అవుతూ సిపిఐ, ఎఐటియుసి సంఘాలను విచ్ఛిన్నం చేసే కుట్రలను సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషంలు ఖండించారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్‌లో పని చేస్తున్న మహిళా కార్మికురాలు జనగామ స్వప్న కారణంగా బాధపడుతున్న ఒక కుటుంబానికి సాయం చేసేందుకు తమ యూనియన్ నాయకుడు మడ్డి ఎల్లయ్య పూనుకోవడం వలన అది గొడవకు దారి తీయడం, కులం రంగు పులుముకోవడమనేది దురదృష్టకరమని అన్నారు. ఫిర్యాదు దారు ఒకరైతే, సిపిఐ, ఎఐటియుసి నాయకులు సహకరిస్తే, మద్ధతిస్తే అరెస్ట్ చేయడమనేది ఉంటుందా అని ప్రశ్నించారు. ఇది మూర్ఖత్వపు ప్రకటన కాక మరేంటని వారు ప్రశ్నించారు. చట్టం పట్ల, న్యాయస్థానాల పట్ల తమకు పూర్తి గౌరవం ఉందని, పద్ధతులు ఇలానే కొనసాగితే పారిశ్రామిక అశాంతికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులే పూర్తి బాధ్యులు అవుతారని హెచ్చరించారు.

# వాస్తవ లాభాలను ప్రకటించి కార్మికులకు వాటా చెల్లించాలి

**- టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2023-24 సంవత్సరానికి సింగరేణి సంస్థ గడించిన వాస్తవ లాభాలను యాజమాన్యం వెంటనే ప్రకటించి, కార్మికులకు వాటా చెల్లించాలని టిబిజికెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. యైటింక్లయిన్ కాలనీలోని టిబిజికెఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం గడిచి ఐదు నెలలు పూర్తయిన ఇప్పటి వరకు లాభాలు ఎంత వచ్చాయో సింగరేణి యాజమాన్యం ప్రకటించక పోవడం శోచనీయమని అన్నారు. దసరా ఇంకా నెల రోజులు కూడా లేని పరిస్థితుల్లో లాభాలు ఎంత వచ్చాయో కార్మిక వర్గానికి తెలియచేయకపోవడంతో కార్మిక వర్గం నిరాశ లోనవుతుందని అన్నారు. గుర్తింపు కార్మిక సంఘం, ప్రాతినిధ్య సంఘాలు పత్రాలు రాలేదని ఇంతా కాలం చెప్పాయని, ఇప్పుడు పత్రాలు తీసుకున్నాయని, త్వరగా లాభాలను ప్రకటించే చర్యలు తీసుకోవాలని అన్నారు. లాభాల ప్రకటనకై ఈ నెల 19న టిబిజికెఎస్ ఆధ్వర్యంలో అన్ని జిఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ



సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు నూనె కొమురయ్య, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, నాయకులు పర్లపల్లి రవి, చెల్పూరి సతీష్, మల్లేశ్వర్ రావు, చౌడ శ్రీనివాస్, కమలాకర్, రవి, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాకేష్ తదితరులున్నారు.

# నిర్బంధ పాలన కొనసాగించడమే ప్రజాస్వామ్యమా

**- పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

పౌర హక్కుల సంఘం నిజ నిర్ధారణ సభ్యులను అక్రమ అరెస్ట్ చేయడం, నిర్భంధ పాలన కొనసాగించడమే ప్రజాస్వామ్యమా అని తెలంగాణ ప్రభుత్వాన్ని పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షురాలు పుల్ల సుచరిత, సహాయ కార్యదర్శులు బొడ్డుపల్లి రవి, గడ్డం సంజీవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాడ రాజన్న, మోటపలుకుల వెంకట్, బండారి రాజలింగయ్య, రెడ్డి రాజుల సంపత్, నక్క సత్యనారాయణలు ఒక సంయుక్త ప్రకటనలో సూటిగా ప్రశ్నించారు. తెలంగాణలో మళ్లీ ఎన్‌కౌంటర్‌లు జరుగుతున్న సంఘటనలపై పౌర హక్కుల సంఘం నిజనిర్ధారణ బృందం శనివారం తెల్లవారు జామున నాలుగు బృందాలను మణుగూర్ పట్టణంలో వివిధ ప్రాంతాలలో అక్రమంగా నిర్బంధిస్తూ అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులతో అడ్డుకోవడం అంటనే జరిగిన ఘటనలకు బాధ్యులుగా పరిగణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఎన్‌కౌంటర్‌లు నిజమైతే ఎందుకు అడ్డుకుంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం అరెస్ట్ చేసిన బృందాన్ని విడుదల చేయాలని, రఘునాథపల్లి, కరికగూడెం అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై నిజనిర్ధారణ బృందాన్ని వెళ్లనిచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎసిఎంఓకు ఎఐటియుసి నాయకుల సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌కు ఎసిఎంఓగా పదోన్నతి వచ్చిన సందర్భంగా గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌కు ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, వైవి.రావు, కె.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, జిగురు రవీందర్, ఎంఆర్‌సి రెడ్డి, మాదన మహేష , రంగు శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గండి ప్రసాద్, దొంత సాయన్న, శ్యాంసన్, దాసరి అనిల్, వేముల అశోక్, భాస్కర్, ఎవిఎస్ ప్రకాష్ తదితరులున్నారు.




# పెద్దపల్లి వార్త



పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## సమస్యలపై వర్క్‌షాప్ డిజిఎంకు వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న ప్లేడేలు, మంచినీరు, మ్యాన్ పవర్ తదితర సమస్యలపై వర్క్‌షాప్ డిజిఎం ఎర్రన్నకు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో నాయకులు శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి, నాయకులు నాచగోని దశరథం గౌడ్, సైదులు, అనుమ రాయమల్లు, రవీందర్ గౌడ్, వంగ సురేష్ గౌడ్, మసూద్ అలీ, ప్రవీణ్, రాజ్‌కుమార్, లక్ష్మీనారాయణ, వాసుదేవా రెడ్డి, శ్యాం, మొగిలి, యాదగిరి, రాజయ్య, సంపత్, వెంకటేష్, రాజేష్, మహేష్, రాకేష్, నరేష్, వడ్లకొండ శ్రీనివాస్, సందీప్, అన్వేష్, భారతాల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## అడిషనల్ సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌కు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ కిరణ్ రాజ్‌కుమార్‌కు ఎసిఎంఓగా పదోన్నతి వచ్చిన సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులను అధిరోమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, మైస రాజేష్, సీనియర్ నాయకులు కలువల రాజేశం, కొంకటి సిద్ధార్థ తదితరులున్నారు.

## గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ జెడ్పిటిసి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి,వెన్నంపల్లి,పందిళ్ళ గ్రామలతో పాటు పలు గ్రామాల్లో ప్రతిష్టించిన వినయక మండపాల వద్ద సామూహిక కుంకుమార్చనలు, సత్య నారాయణ వ్రతాలు నిర్వహిం చారు. పలు వినాయక మండపాల వద్ద మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు,గ్రామస్థులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ప్రిన్సిపాల్‌గా పుల్యాల లక్ష్మారెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణానికి చెందిన విద్యావేత్త పుల్యాల లక్ష్మారెడ్డి జాతీయ ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపిక కగా హైద్రాబాద్‌లో అవార్డును అందజేశారు. ఈ మేరకు ఆల్‌ఇండియా ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుల ప్రధానోత్సవం చేయగా ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డికి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందజేశారు. అలాగే 2024 విద్యా సంవత్సరానికి బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డును డిజిటల్ సట్రైలైట్ స్కూల్ అవార్డును కూడా అందజేశారు. పుల్యాల లక్ష్మారెడ్డి గత 35 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలను అందిస్తున్నారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో ఋూన్సీ




విద్యాలయాన్ని స్థాపించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. అనంతరం చొప్పదండి పట్టణంలో ఝూన్సీ విద్యాలయాన్ని ప్రారంభించి ఇక్కడ కూడా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. అలాగే కరీంనగర్ నగరంలో విద్యార్థి పాఠశాలను ప్రారంభించి విద్య సేవలను అందించారు. గత 35 సంవత్సరాలుగా అలుపెరుగకుండా విద్య సేవలను అందిస్తున్న పుల్యాల లక్ష్మారెడ్డిని ఆల్ ఇండియా ప్రైవేటు స్కూల్‌అసోసియేషన్ గుర్తించి జాతీయ స్థాయి ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ట్రస్మా కార్యవర్గం, చొప్పదండి మండల ట్రస్మా కార్యవర్గం లక్ష్మారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

# చొప్పదండి వార్త



# పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**చొప్పదండి ప్రభాతవార్త :**

పోలీసులు విధులను నిర్వర్తిస్తుండగా ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి అనూషతెలిపారు. ఈ మేరకు ఈనెల 14న అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో 100 నెంబరుకు ఫోన్ రావడంతోపెట్రోలింగ్ సిబ్బంది హెడ్‌కానిస్టెబుల్ రవికుమార్ హోంగార్డు ఎల్లయ్య మండల పరిధిలోని గుమ్లాపూర్‌కు చెరుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతున్నారని అర్ధరాత్రి ఫోన్ రావడంతో హుటహుటిన వారు గుమ్లాపూర్‌కు బయలుదేరారు మార్గ మధ్యంలో ఇద్దరు వ్యక్తులు కనిపించగా వారిని ఎవరు అని పోలీసులు విచారించగా తమ ద్విచ్ఛక్రవాహనం పెట్రోల్ అయిపోయిందని నడుచుకుంటూ వెళ్తున్నామని తెలుపగా వారిని జీపులో తీసుకుని బండి వద్దకు పోలీసులు వెళ్లారు. అ సమయంలోకొలపురి విజయ్ అనే వ్యక్తి పోలీసులతో దురుసుగా ప్రవర్తించినట్లు ఎస్సై తెలిపారు. వీరు దొంగలు కాదని పెట్రోల్ కోసం నడుచుకుంటు వెళ్తున్నారని పోలీసులు అతనికి చెప్పిన వినకుండా జీపులో ఉన్నవారిని దించండి మేము అతనని కొడతామని బండి స్టేషన్‌కు తీసుకువెళ్తున్న వినకుండా దురుసుగా ప్రవర్తిస్తూ విధులు నిర్వర్తిస్తున్న పోలీసులకు ఆటంకం కలిగించడంతో హెడ్‌కానిస్టెబుల్ రవికుమార్ ఫిర్యాదు మేరకు కొలపురి విజయ్‌మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నిమజ్జనం రోజున పలు జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్సై జి అనూష**



**చొప్పదండి ప్రభాతవార్త:** వినాయక మండప నిర్వాహకులు సోమవారం నిర్వహించే వినాయక నిమజ్జనంలో పలు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలని ఎస్సై జి అనూష సూచించారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఆరవ వార్డులో నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని సందర్శించి వినాయక మండపానికి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులకు అన్నదానాన్నివడ్డించి అనంతరం మాట్లాడారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అత్యంత భక్తి శ్రద్దలమధ్య నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. భక్తులు భక్తి శ్రద్దలతో గణనాథుని నామస్మరణ చేసుకుంటూ సంప్రదాయ పద్ధతిలో ఉత్సవాలను నిర్వహించుకుని పోలీస్‌శాకకు సహకరించాలని కోరారు. అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకుంటే ఎలాంటివారైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు బద్దం శశిదర్ రెడ్డి, సాగర్, కల్లెం నవీన్‌కుమార్, కట్ల రాజీవ్, సతీష్, కొదాటి శ్రీనాథ్, శ్రీకాంత్, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా చొప్పదండిలోని పలు వినాయక మండపాలలో కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించగా పలువురు భక్తులు పాల్గోన్నారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా నిమ్మల సుధాకర్

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రుక్మాపూర్ మోడల్ స్కూల్ నూతన ప్రిన్సిపాల్‌గా నిమ్మల సుధాకర్ పదవి బాధ్యతలను స్వీకరించారు. చొప్పదండి ఆదర్శ పాఠశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన కోల రమేష్ రామడుగు మోడల్ స్కూల్‌కు బదిలి కాగా బోయినిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన నిమ్మల సుధాకర్ చొప్పదండి మోడల్ స్కూల్‌కు బదిలిపై వచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించి ప్రభాతవార్తతో మాట్లాడారు. విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద చూపడంతో పాటు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు తమ ఉపాధ్యాయ వర్గంతో కలిసి శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. పదిలో పది సాధించేందుకు తమ ఉపాధ్యాయ సిబ్బంది తప్పకుండా కృషి చేస్తారని తెలిపారు. విద్యార్థులకు సమస్యలుంటే తక్షణమే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

# ముప్పైవేల వంటసామాను వితరణ

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ఆర్నకొండ భక్తమార్కండేయ పద్మశాలి సంఘానికి ముప్పై వేల రూపాయల విలువ చేసే వంట సామాగ్రిని కళ్యాణపు శ్రీనివాస్ వితరణగా అందజేశారు. ఆర్నకొండ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం అద్యక్షులు మచ్చ రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి కోసం పలువురు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు దూస రవి, ప్రధాన కార్యదర్శి చిందం శ్రీనివాస్, కార్యదర్శి పోలు రవి, చిందం శ్రీనివాస్, దూస భూమయ్య, ఎనగందుల రాజేశం, గౌడ అనంద్, రుద్ర మల్లేశం, ఎనగందుల వెంకటేశం, ఎన్నం రాజమౌళి, కొక్కుల రాజశేఖర్, దూస చంద్రమౌళి, సుంకనపెల్లి రాజేశం, పాల్గోన్నారు.

# తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణానికి చెందిని సినిమా పాటల రచయిత, పుస్తక రచయిత తెలుగుబాషా పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్‌ను హైద్రాబాద్‌లో తెలుగు సినిమా రచయితల వేడుకల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా ఘనంగా సన్మానించారు. రచయితల సంఘం అద్యక్షులు పరుచూరి గోపాలకృష్ణ, సైదెట్ రౌడి, అసెంబ్లీ రౌడి, ఇంద్ర, బొబ్బిలిరాజ, సమరసింహారెడ్డి, చలన చిత్రాల దర్శకులు బి. గోపాల్ ప్రధాన కార్యదర్శి ఉమర్జీ, అనురాద కోశాధికారి నటరాజ గోపాలమూర్తి పురస్కారాన్ని అందజేసి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినిమా దర్శకులు రాఘవేందర్‌రావు, డి సురేష్‌బాబు, విజేంద్ర ప్రసాద్, సత్యనాంద్, మురళిమోహన్, అందెశ్రీ, మౌన శ్రీ మల్లిక్, పలువురు సినిమా దర్శకులు ప్రముకులు, రచయితలు పాల్గోన్నారు.

# సామూహిక నిమజ్జనాన్ని విజయవంతం చేయండి

చొప్పదండి ప్రభాతవార్త: ప్రతి సంవత్సరం హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలో నిర్వహిస్తున్న సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్నివిజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి క్రిష్ణఅన్నారు. ఈ మేరకు శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో సామూహిక నిమజ్జనోత్సవ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థ ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, నాయకులు దండె లింగన్న, సిరిపురం భూమయ్య, దండె సత్యనంద్, చెట్‌పల్లి కిషన్, దండె మహేష్, చల్లా అనూష్, రొడ్డవేణి రాజు, చిలుకునూరి లక్ష్మిరాజం, కొత్తపల్లి శ్రీనివాస్, మామిడాల రమణ, పంజాల గంగయ్య, ఇప్పనపల్లి కొమురయ్య, కుమార్, తదితరులు పాల్గోన్నారు.



# గణేష్ మండపాలలో ఘనంగా కుంకుమ పూజలు

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంతోపాటు పలు వినాయక మండపాలలో కుంకుమ పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు మండల పరిధిలోని గుమ్లాపూర్‌గ్రామంలో ప్రధానర్చకులు బైరి శ్రీకరాచార్యులు మహిళలతో కుంకుమ పూజలను నిర్వహించారు. పలువురు మహిళలు పాల్గోని స్వామి వారి కృపకు పాత్రులైనారు. అలాగే చొప్పదండి పట్టణంలోని గణేష్‌నగర్‌లో కుంకుమ పూజలు నిర్వహించగా పలువురు మహిళలు పాల్గోన్నారు. ఈ కార్య క్రమంలో కమిటి సభ్యులు కొక్కుల రాంమోహన్, కొక్కుల రామ చంద్రం, గౌడ లక్ష్మయ్య, బాలి చంద్రమౌళి, మహిళలు చెట్‌పల్లి అంజలి, కొక్కుల మమత, మంజుల, సిలగాని లలిత, గౌడ బారతి, లక్ష్మి, వసంత, కస్తూరి, తనూజ, అనుమండ్ల ప్రమీల, రమ తదితరులు పాల్గోన్నారు. 13వ వార్డులో యంగ్‌బాయ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కుంకుమ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అద్యక్షులు మహ్మద్ జహీరోద్దీన్, సభ్యులు సంజీవ్, మంద చందు, కన్నయ్య, శేఖర్, రమేష్, ఖాజు, షబీర్, శ్యాం, మోహన్, కుమార్, శ్రీరాం, యుగేందర్, అఖిల్, పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, తదితరులు పాల్గోన్నారు.

# రోడ్డుపై గుంతలు పూడ్చిన దుర్గయ్య



**చొప్పదండి ప్రభాతవార్త:** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం గణేష్ నిమజ్జనం ఉండడంతో చొప్పదండికి చెందిన సామాజిక స్పృహ కలిగిన దుర్గయ్య రోడ్డుపై గుంతలను పూడ్చారు. ఆయన గత కొద్ది కాలంగా తన సొంత ఆటోలో రోడ్డుపైఎక్కడ గుంతలు ఏర్పడిన పూడ్చేవాడు. ఈసందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

# ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ బీజేపీ

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

**- జోరుగా బిజెపి సభ్యత్వ నమోదు**

వేములవాడ, ప్రభాతవార్త.



అత్యధిక సభ్యత్వంతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా బిజెపి ఏర్పడిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి వేములవాడ పట్టణ అధ్యక్షుడు, కౌన్సెలర్ రేగుల సంతోష్‌బాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ హాజరుగా కాగా మొదట పట్టణ అధ్యక్షుడు, కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్‌లకు బిజెపి పార్టీ సభ్యత్వం ఇచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మద్దతు మూడవ సారి బిజెపి అధికారంలోకి వచ్చిందని అన్నారు. దేశం కోసం, దేశ ప్రయోజనాల కోసం, దేశ అభివృద్ధి కోసం, ప్రపంచంలోనే భారత్‌ను విశ్వగురువుగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోడీ వికసిత్ భారత్ లక్ష్యంగా నిర్విరామంగా కృషి చేస్తున్నారని, ఈ కృషి ఫలితంగానే దేశం ప్రపంచంలోనే ఐదవ ఆర్థిక అభివృద్ధి దేశంగా ఎదిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు పిన్నింటి హనుమండ్లు, అక్కపల్లి వివేక్ రెడ్డి, మాజీ రూరల్ ఎంపిపి బండ మల్లేశం, గుడిసె మనోజ్, రేగుల రాజ్ కుమార్, మైలారం శ్రీనివాస్, గోపు బాలరాజు, మెరుగు లక్ష్మణ్, నామాల శేఖర్, మామిండ్ల లక్ష్మిరాజం, రంజిత్ రెడ్డి, రేగుల శ్రీకాంత్, బిళ్ల కృష్ణ, అన్నం నర్సయ్య, సగ్గు రాహుల్ తదితరులున్నారు.

# గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజక వర్గ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల సమావేశం

**- కన్వీనర్‌గా పాల్గొన్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన గల్ఫ్ కార్మికులు అధికంగా ఉండే నియోజక వర్గ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కన్వీనర్‌గా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ వినోద్ ఆధ్వర్యంలో రూపొందించిన గల్ఫ్ బాధితులకు సంబంధించి ఐదు అంశాలపై సమావేశంలో చర్చించారు. గల్ఫ కార్మికుల సంక్షేమంపై అధ్యయం చేయడానికి ప్రభుత్వం ఒక సలహా కమిటీ ఏర్పాటు చేయడం, హైదరాబాద్ ప్రజా భవన్‌లో ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహిస్తే బాగుంటుందని, గురుకుల పాఠశాలలో, కళాశాలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5శాతం సీట్లు కేటాయిం చాలని, గల్ఫ్ దేశాల్లో మరణించిన కార్మికుల కుటుంబానికి 5లక్షల ఎక స్గ్రేషియా



చెల్లించాలని తదితర సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో గల్ఫ్ కాఙ్మకుల కోసం చర్చించిన అంశాలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని వారు పేర్కొన్నారు.

# సీతారం ఏచూరికి ఘన నివాళులు

చందుర్తి, ప్రభాతవార్త.



సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి, దేశానికి తీరని లోటని సిపిఎం మండల శాఖ అధ్యఓఉడు మల్యాల నర్సయ్య అన్నారు. శనివారం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సతాపం తెలిపి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లారెడ్డి, వంకమల్ల రఘుపతి, కొమ్ము చరణ్, నరేష్, ఈదుల మల్లేశం, ప్రశాంత్, కన్నం రాజు, మునిగంటి అంజయ్య తదితరులున్నారు.

# ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని తారుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలపట్ల అసభ్యంగా ప్రవరితించిన ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని యుఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రామగల్ల సురేష్ డిమాండ్ చేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులే కామంతో కళ్ళు మూసుకపోయి విద్యార్థినీలతో అసభ్యకరరా ప్రవర్తించడం ద్వారా సమాజం తలదించుకునే విధంగా ఉందని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల జిల్లా వ్యాప్తంగా విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# హిందూ పండితునికి ఘన సన్మానం

వేములవాడ, ప్రభాతవార్త.



హిందూ భాషా దినోత్సవం సందర్భంగా శాత్రాజుపల్లి ఉన్నత పాఠశాలలో గ్రేడ్ వన్ హిందీ పండితునిగా పని చేస్తున్న తీగల సత్యనారాయణ గౌడ్‌ను హిందీ భాషకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మండల గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో తిప్పాపురం రేణుక మాత ఆలయం దగ్గర గౌడ కుల బాంధవుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి విక్కుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాజసం ఉట్టిపడే రాజ భాష హిందీ బాషని అన్నారు. హిందీ నేర్చుకుంటే దేశంలో ఎక్కడికి వెళ్లిన భాష సమస్య లేకుండా జీవించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా మండల అధ్యక్షుడు దూలం సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కైరి లింగయ్య, నాగుల శ్రీనివాస్, నాగుల సంపత్, మిద్దె వినీత్ గౌడ్, బైరగోని చిరంజీవి, రామకృష్ణ గౌడ్ తదితరులున్నారు.

## వేములవాడ వార్త

# రాజన్న ఆలయ అర్చకులకు పదోన్నతులు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న బావుసాయిపేట శ్రీనివాస్, చర్లపల్లి భానులకు ముఖ్య అర్చకులుగా పదోన్నతి లభించింది. ఈ మేరకు శనివారం ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి వారికి ముఖ్య అర్చకులుగా పదోన్నతి కల్పిస్తూ ఈవో కార్యాలయంలో ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన విభాగం ఏఈఓ శ్రవణ్, పర్యవేక్షకురాలు పూజిత, సీనియర్ అసిస్టెంట్ మంద స్వామి, పురాణం వంశీ, నరేష్, ప్రధాన అర్చకులు ఈశ్వరిగారి సురేష్ తదితరులున్నారు.

# రాజన్న ఆలయంలో వైభవంగా వినాయక నవరాత్రుత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వినాయక నవరాత్రుత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం లక్ష్మిగణపతి స్వామి వారిని వివిధ రకాల పండ్లతో అలంకరించారు. నాగిరెడ్డి మండపంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద హవనం, హోమంను ఆలయ ప్రధానార్చకులు నమిలికొండ ఉమేష్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. ఈ వేడుకల్లో ఈవో కె.వినోద్ రెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం మహాపూజ చేపట్టారు.

# ఖైరతాబాద్ మహాగణనాథున్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా హైదరాబాద్ ఖైరతాబాద్‌లో కొలువైన 70 అడుగుల శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతిని ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ప్రభుత్వ విప్‌కు ఆశీర్వ చనాలు అందించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండా లని వేడుకున్నారు.

# తాత్కాలిక మట్టి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**-కొట్టుకపోయిన డైవర్షన్ రోడ్డును పరిశీలించిన కలెక్టర్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



లింగన్నపేట వాగుపై తాత్కాలిక మట్టి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి నూతన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. మానేరు వరద ప్రవాహానికి కొట్టుకపోయిన గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగుపై వేసిన తాత్కాలిక రోడ్డును సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డితో కలిసి శనివారం పరిశీలించారు. సిద్దిపేట-కామారెడ్డి ప్రధాన రహదారి మార్గంలో నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పనులను పరిశీలించారు. ఇదివరకు ఉన్న లోలేవల్ బ్రిడ్జిని అనవసరంగా అధికారులు కూల్చివేశారని, ఎగువ మానేరు వరద ఉధృతికి తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకపోయి మండలంలోని పలు గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రాకపోకలు స్తంభించి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కెకె మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. తక్షణం స్పందించిన కలెక్టర్ తాత్కాలిక రోడ్డు పనులు చేపట్టి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల పరిధిలోని ముస్తాఫనగర్ నుండి నమాజ్ చెరువులోకి వచ్చే కాలువను పరిశీలించారు. కాల్వను పూడ్చివేయడం ద్వారా చెరువులోకి వచ్చే నీరు అంతా వృధాగా పోతున్నాయని పలువురు రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అక్కడున్న రైతులకు కలెక్టర్ భరోసా కల్పించారు. కలెక్టర్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, నాయకులు గంగి స్వామి, దేశెట్టి రాజశేఖర్, అంజిరెడ్డి, నర్సింలు, తాజోద్దీన్, విఠల్, జంగం రాజు, ప్రభాకర్, బండ రమేష్‌లతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజలు

మల్లాపూర్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో స్థానిక పద్మశాలీ యువసేన ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం అంగరంగ వైభవంగా పురోహితులు దేశిరాజ్ సంతోష్ మంత్రోచ్ఛరణల మధ్య కుంకుమ పూజలను కన్నుల పండుగగా జరిపారు. ఈ సందర్భంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. ఇక్కడ నిర్వాహకులు సిరిపురం వినోద్, పోతు సురేష్, కొక్కుల నాగరాజ్, సిరిపురం రమేష్, సిరిపురం వసంత్, సంతోష్, కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయం ఎదుట బీడీ కార్మికుల నిరసన

మెట్‌పల్లి సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఎఐఎఫ్ టిటియు ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి మెట్టుపల్లి ఆర్డీవో కార్యాలయం ఎదుట బైఠాయించి శనివారం బీడీ కార్మికుల నిరసన వ్యక్తం చేశారు. శ్రమ జీవులు అయిన బీడీ కార్మికులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని పాత బస్టాండ్ నుండి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లగా.. రెండవ శనివారం సెలవు దినం కావడంతో కార్యాలయం గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు ఎన్. లక్ష్మీ మాట్లాడుతూ.. బుధవారం ఈ నెల 18న ఈ నిరసన విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం ఇస్తామని, అలాగే ఈ నిరసనలకి ముఖ్య కారణం కార్మికులకు నాలుగు వేల రూపాయలు పింఛను ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని, పిఎఫ్ కట్ ఆఫ్ తేదీ లేకుండా బీడీ కార్మికుల పింఛన్ మంజూరు చేయాలని, పదవి విరమణ పొందిన కార్మికులకు రూ. 7000 పింఛన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని, పేద బీడీ కార్మికులకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని లేదా స్థలం ఇవ్వాలని అన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం కఠిన చట్టాలతో అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి. లత పలు గ్రామాల బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## నిమజ్జనం రోజున అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

**మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్‌పల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



మెటుపల్లి సర్కిల్ పరిధిలో ఈ నెల 16, 17 తేదీల్లో జరిగే వినాయక నిమజ్జనం సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే వారిపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుసారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే రౌడీ షీట్లు తెరుస్తాం అని మెటుపల్లి సిఐ నిరంజన్ రెడ్డి శనివారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మెటుపల్లి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మెటుపల్లి డివిజన్ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పకడ్బంది చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రౌడీ షీటర్లు ఆటంకం కలిగించే వారితో పాటు డిజె నిర్వాహకులను తహశీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేయడం జరిగిందన్నారు. మెటుపల్లిలో 96 మందిని, మల్లాపూర్‌లో 42 మంది, ఇబ్రహీంపట్నంలో 37 మందిని బైండోవర్ చేసామని, కొత్తగా ఎవరైనా నిమజ్జనం రోజున అల్లర్లు సృష్టించి, ఆటంకం కలిగిస్తే వారిపై కూడా రౌడీ షీట్లు తెరుస్తామని అన్నారు. రౌడీషీట్లతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఈ విషయం దృష్టిలో పెట్టుకొని నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలని, నిమజ్జనం మధ్యాహ్నం 12 గం॥ల నుండి రాత్రి 11 గంటలలోపు ముగించాలన్నారు. నిమజ్జనం బందోబస్తు కోసం 150 మంది పోలీసులు, 50 స్పెషల్ పోలీసులు విధులు నిర్వహిస్తారని, బందోబస్తు మెటుపల్లి డిఎస్పీ ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించబడునని అన్నారు. డీజె నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోను సౌండ్ బాక్స్‌లు ఇవ్వవద్దని ఒకవేళ ఇస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు వారిపై కేసులు నమోదు చేస్తామని, అలాగే గ్రామాల్లో మద్యం విక్రయిస్తే తీవ్ర స్థాయిలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

## వినాయకునికి ఘనంగా విశేష పండ్ల అభిషేకం

మెట్‌పల్లి టౌన్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



ఆర్యవైశ్య సంఘం మెట్పల్లి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ రోజు విశేష పళ్ల అభిషేకము సువర్ణ పుష్పాభిషేకం వినాయకుడికి ఇష్టమైన 21 రకాల ఆకులతో బిల్వార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వినాయకునికి మొక్కులు చెల్లించారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు రాంబాబు గారు, చాద చందు గారు, పుల్లూరి జగదీశ్వర్ గారు, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, దేవాలయం అధ్యక్షులు చాద సురేష్, దొంతుల లక్ష్మీనారాయణ, కొత్తనవీన్, ఎలగందుల అజయ్, చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి గోపి, దొంతుల సంతోష్, కటకం శంకర్ జలంధర్, లక్ష్మీనర్సయ్య పాల్గొన్నారు.

మంథని వార్త

## పారుపల్లి గౌడ సంఘం పెద్ద మనిషిగా బోడ లక్ష్మణ్ గౌడ్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం పారుపల్లి గ్రామ గౌడ సంఘం కుల పెద్ద మనిషిగా బోడ లక్ష్మణ్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం గ్రామంలో జరిగిన సమావేశం సందర్భంగా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, నిరుపేద గౌడ కుటుంబాలకు గౌడ సంఘం తరుపున అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు రత్నాకర్ గౌడ్, సంతోష్ గౌడ్, అనిల్ గౌడ్, బాపు గౌడ్, సమ్మయ్య గౌడ్, కె.శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## క్రిష్ణవేణిలో ఘనంగా గణేష్ నవరాత్రుత్సవ వేడుకలు

**- డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి నిర్వహణలో**

**అలరించిన చిన్నారుల ప్రదర్శనలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.




గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని క్రిష్ణవేణి హైస్కూల్‌లో శనివారం గణేష్ నవరాత్రుత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలో మార్కండేయకాలనీ, అడ్డగుంటపల్లి, ఎఫ్‌సిఐ రోడ్డులో గల బ్రాంచీల విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్కేజీ నుంచి హైస్కూల్ క్లాస్‌కు చెందిన విద్యార్థులు ఆయా గీతాలలో నృత్య ప్రదర్శన చేపట్టారు. ఆధ్యాత్మిక, సంప్రదాయ, మోడ్రన్ తదితర నృత్యాలు ఆహ్వానితులతోపాటు అక్కడి వారందరినీ అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లింగాపూర్‌లో హిందీ దివస్ వేడుకలు

మెట్‌పల్లి సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :



మండలంలోని బండలింగపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు శనివారం హిందీ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్ర లేఖనం, క్విజ్ తదితర పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అలాగే హిందీ ఉపాధ్యాయుడు రాజకుమార్‌ను సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు జితేందర్, ఉపాధ్యాయుల, మ్యాన శ్రీనివాస్, నర్సింహచారి పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన కమిటీ వేయడం హర్షనీయం

## టీఎంవైఎస్ ఇంచార్జ్ జీడీ శ్యాంసుందర్

మానకొండూర్, ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరిచిన నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన కమిటీ వేయడం పట్ల దేవునిపల్లి సొసైటీ మాజీ చైర్మన్, ఆల్ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మానకొండూర్ మండల ఇంచార్జ్ జీడీ శ్యాంసుందర్ శనివారం ఒకప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కమిటీ కో చైర్మన్‌గా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, కమిటీ సభ్యులుగా రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క, ఎంపీ మల్లు రవిని నియమించడం హర్షించదగిన విషయం అని అన్నారు. కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సింగరేణిలో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహణపై సమీక్ష

గోదావరిఖని, ప్రభాతవార్త.



అక్టోబర్ 2 నుంచి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహించబోయే స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమ నిర్వహణపై సింగరేణి డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వర్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు పరిసరాల ఎంపిక చేసే కార్యక్రమం కోసం సింగరేణి భవన్ నుంచి అన్ని విభాగాల, అన్ని ఏరియాల జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేపట్టారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఈ స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమం నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో భాగంగా ఆఫీస్, గనుల నందు చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్ర పరుచుకొని, సుందరీకరించుకోవాలని అన్నారు. కార్యక్రమాల నివేదికను రోజూవారిగా సింగరేణి ప్రధాన కార్యాలయంకు పంపించాలని తెలిపారు. అనంతరం జీఎం అండ్ నోడల్ అధికారి ఎ.రవికుమార్ కార్యక్రమ విధి విధానాలను డైరెక్టర్లకు, అన్ని ఏరియాల జీఎంలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం సిడిఎన్ ఎస్‌డిఎం సుభానీ, జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, కార్పొరేట్ ఆఫీస్ నుంచి సింగరేణి స్పెషల్ క్యాంపెయిన్ 4.0నోడల్ ఆఫీసర్, జీఎం ఐఅండ్‌పిఎం ఎ.రవికుమార్, అన్ని విభాగాల, అన్ని ఏరియాల జీఎంలున్నారు.

## జీఎం కార్యాలయ గణేషుని వద్ద ప్రత్యేక పూజలు, అన్నదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్, సేవా అధ్యక్షురాలు అనిత పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా జీఎం దంపతులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ వినాయకుడి అనుగ్రహం ప్రతి ఉద్యోగిపై ఉండాలని, సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ కెహెచ్ఎన్ గుప్తా, జీఎం క్వాలిటీ కెవి రావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు, చంద్రశేఖర్, నాగేశ్వర్ రావు,చిలక శ్రీనివాస్, ఆంజనేయ ప్రసాద్, ప్రభాకర్, ధనలక్ష్మి బాయి, వీరారెడ్డి, హనుమంత రావు, దేవాచారి, ఇందూరి సత్యనారాయణ తదితరులున్నారు.

## మెడికల్ చెకప్‌లు రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదు

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు మెడికల్ చెకప్‌లు రద్దు చేయకపోతే ఉద్యమం తప్పదని కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు అన్నారు. మెడికల్ చెకప్‌లు నిరసిస్తూ సెక్టార్ వన్, సెక్టార్ టూ, సివిక్ మెయింటెనెన్స్ కార్మికులు పోస్ట్ ఆఫీస్ దగ్గర శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగాకాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు కడారి సునీల, తోకల రమేష్, మద్దెల శ్రీనివాస్, శనిగల శ్రీనివాస్, అబ్దుల్ కరీం, శనిగరపుచంద్రశేఖర్‌లు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి మెడికల్ చెకప్‌లకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురమ్మ, చంద్రారెడ్డి, సతీష్, సారయ్య, రమ, కేతమ్మ, సుధాకర్, లక్ష్మి, దుర్గయ్య, శ్రీనివాస్, శేషు తదితరులున్నారు.

# మారుపేర్లు, విజిలెన్స్‌బాధితుల సమస్యను పరిష్కరించేందుకు కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యంతో వచ్చే నెలలో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో వన్‌టైమ్ సెటిల్మెంట్ కింద కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో మారుపేర్లు, విజిలెన్స్ పెండింగ్ కేసుల బాధితులు సీతారామయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఎన్నికల వల్ల సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగిందని, అక్టోబర్‌లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో వీరి సమస్యల పరిష్కారం కోసం కృసి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వైవి.రావు, కె.స్వామి, ఆరెల్లి పోశం, ఎం.సంపత్ తదితరులున్నారు.



## బీసీసంక్షేమసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంగు సంపత్‌గౌడ్ నియామకం

మానకొండూర్, ప్రభాతవార్త :



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రంగు సంపత్‌గౌడ్‌ను జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నియమించి నియామక పత్రం అందజేశారు. సహకరించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరుశురాంగౌడ్, జిఎస్. ఆనంద్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్యగౌడ్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్‌చారి, బీసీ యువజన సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు మాదాసు సంజీవ్, బీసీ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌యాదవ్, బీసీ మహిళ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ, ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్‌గౌడ్ మాట్లాడుతూ కోర్టు తీర్పును అనుసరించి కులగనన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆతర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ సమస్యలు పరిష్కరించుటకు నావంతు కృషిచేస్తానని, పెండింగ్‌లో ఉన్న బీసీ రుణాలు సాధించేవరకు బీసీల్లో ఉన్న అన్ని ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయించే వరకు పోరాడుతానని బీసీల రాజ్యాధికారమే అందిమ లక్ష్యమని సాధించే వరకు పోరాడుతుమని రంగు సంపత్‌గౌడ్ తెలిపారు.

## తుమ్మేటి సమ్మిరెడ్డి మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు

### - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ సీనియర్ నాయకుడు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, పార్టీ మీడియా సెల్ కన్వీనర్‌గా సమ్మిరెడ్డి సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించాడని కొనియాడారు. ముఖ్యంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసిమెలిసి ఉండేవారని, వారి కష్టసుఖాల్లోను పాలుపంచుకునేవాడని పేర్కొన్నారు. అంతేకాకుండా పార్టీ అగ్రనాయకులతో ఆయనకు సత్సంబంధాలు కొనసాగించేవారని, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ నియామకమైన విషయం తెలియగానే సమ్మిరెడ్డి వెంటనే మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు అందజేసిన విషయాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి గుర్తుచేశారు. తుమ్మేటి సమ్మిరెడ్డి మృతితో కాంగ్రెస్ పార్టీ డైనమిక్ లీడర్‌ను కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. తుమ్మేటి మృతికి సంతాపంతో పాటు ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రగాభ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఓదెలలో సామూహిక కుంకుమ పూజ

ఓదెల,ప్రభాతవార్త :



ఓదెల మండల కేంద్రంలో రజక యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయకుని మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్ పాల్గొని పలు వినాయక మండపాల వద్ద గణపతికి ప్రత్యేక పూజలు చేసినారు. వారి వెంట వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# గణపతి దేవుని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలి






- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

**మంథని - ప్రభాతవార్త:** గణపతి దేవుని ఆశీస్సులతో రాష్ట్రంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని అదేవిధంగా వినాయకుని నిమజ్జన వేడుకలను సామరస్యంతో జరుపుకోవాలని రాష్ట్ర ఐటీ మం త్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకునితో పాటు పట్టణంలోని పలు గణపతి విగ్రహాలను ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని పట్టణంలో అనేక ప్రాముఖ్యమైన దేవాలయాలు ఉన్నాయని ఇక్కడ గణపతి నవరాత్రి ఉత్సవాతు ఎంతో ఘనంగా నిర్వహిస్తారని ఆయన అన్నారు. గణపతి దేవుని ఆశీస్సులు తనతో పాటు నియోజకవర్గంలోని అందరికి ఉండాలని ఆయన అన్నారు. వినాయక నవరాత్రి వేడుకలు ఎంత ప్రాముఖ్యంగా జరుపుకున్నారో నిమజ్జన వేడుకలు కూడ సంతోషంగా జరుపుకోవాలని అధికారులకు, పోలీసులకు సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీచౌక్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ కొమురోజు చంద్రమోహన్, కార్యదర్శి పెండ్యాల రాంకుమార్, ఉపాధ్యక్షుడు ఒల్లాల ఆశోక్, ఆర్థిక కార్యదర్శి సిరిపురం రమేష్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ చైరన్ పెండ్రు రమసురేష్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర వికె రవి, మాజీ ఎంపిటిసి ఒడ్నాల ప్రవల్లిక, రేపాల ఉమాదేవి, కొమురోజు శ్రీనివాస్, కజ్జం శంకర్, ఒల్లాల వెంకన్న, కొమురోజు మదూకర్, కొమురోజు వేణు, సురేష్, సుమన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనాన్ని పకడ్బందీగా చేపట్టాలి

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



**మానకొండూర్, ప్రభాతవార్త :** గణేష్ నిమ్జనాన్ని పకడ్బందీగా చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులకు సూచించారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని చెరువుకట్టపై నిమజ్జనం ఏర్పాట్లను ఎమ్మెల్యే కవ్వంపల్లి, స్థానిక కాంగ్రెస్ నేతలు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ప్రజలు గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని తెలిపారు. మానకొండూర్ చెరువు వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు భారీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. వరంగల్, కరీంనగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని నిర్వహించనున్న గణేష్ నిమజ్జనం ఏర్పాట్లలో విధులు నిర్వహించే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని సూచించారు. చెరువు కట్ట సమీపంలో విద్యుత్ దీపాలు, క్రేన్లు, కంచెలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రచారి, మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలుయాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, జడల రమేష్, గోపు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్ర సురేష్, ఇర్ఫాన్, ఒగ్గు దామోదర్, రామిడి తిరుపతి, సీఐ స్వామి, తహసీల్దార్ రాజేశ్వరి, మున్సిపల్ డీఈ, ఎంపీడీఓ, ఎంపీవో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# లంబోధరునికి విశేష పూజలు

- బట్టివాడ గణపతికి 108 నైవేద్యాలు - అశోక్‌నగర్ గణపతి వద్ద గణపతి హోమం
- మైసమ్మగడ్డలో డిఎస్పీ రఘుచందర్ పూజలు - పలు మండలాల్లో అన్న ప్రసాదం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నెలకొల్పిన అన్ని మండపాల్లో లంబోధరునికి విశేష పూజలు చేస్తూ నిర్వాహకులు భక్తిభావాన్ని చాటుకుంటున్నారు. మండపాల వద్ద అటవిడుపు కోసం మహిళలు కోలాటాలతో నృత్యాలు, ఒగ్గు కథలు, పిల్లల డ్యాన్సులు చేయడంతో పాటు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లోని గణపతి వద్ద గణపతిహోమం, బట్టివాడ గణపతికి మహిళలు 108 రకాల నైవేద్యాలు సమర్పించగా నిర్వహకులు చిట్ల అంజన్న, పోలు కిషన్, సిద్ధం రాజశేఖర్, నవీన్, గంగారాం బండారి చిన్న మల్లయ్య, చిట్ల అశోక్ తదితరులు ప్రత్యేక పూజలు చేయగా మహిళలు కోలాటం ఆడారు. పూజారి చంద్రశేఖర్ శర్మ లంబోధరునికి భోగాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేంధర్‌రెడ్డి, వినూత్నరెడ్డిలు దర్శించుకున్నారు. విద్యానగర్ మైసమ్మగడ్డలో నెలకొల్పిన లంబోధరునికి జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, జగిత్యాల పట్టణ సిఐ వేణుగోపాల్, కొండా లక్ష్మణ్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయగా పోలీస్ అధికారులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేయగా డిఎస్పీ, సిఐలు ప్రారంభించారు. దేవిశ్రీ గార్డెన్స్‌లో వినాయకుడికి నిర్వాహకులు పెండెం గంగారాం, పెండెం మహేందర్, ప్రవీణ్, రమేష్ తదితరులు జగిత్యాల జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్దార్ సత్రంలోని గణపతి వద్ద మహిళలు కుంకుమ పూజలు చేయగా వైశ్య సంఘం అధ్యక్షులు వూటూరి నవీన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం చేశారు.

# ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజ్ వాకర్స్‌తో నరేందర్ రెడ్డి ముఖాముఖి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో శనివారం ఉదయం వాకర్స్‌తో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరోగ్యంగా జీవించడం వలన కార్యకలాపాలను చాలా ఉత్సాహంగా నిర్వర్తించవచ్చని, విధులను చాలా సంతోషంగా నిర్వర్తిస్తామని అన్నారు. ముఖాముఖిలో భాగంగా వారు పలువురు వాకర్లతో సమావేశమై రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మద్దతు తెలపాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ఎన్నికలలో పోటీ చేస్తున్నానని చెప్పారు. విద్యారంగంలో అపార అనుభవం కలిగినవాడిగా, జూనియర్ కళాశాలలు ఎదురుకుంటున్న పలు సమస్యలను పరిష్కరించడానికై, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఈ ముఖాముఖిలో భాగంగా వారు వాకర్స్ అందరిని కలిసి వారి అభ్యర్థిత్వాన్ని తెలిపారు. అందుకు గాను వారందరు మీకే మద్దతిస్తామని హామీ ఇవ్వడమే కాకుండా ప్రచారంలో సైతం ముందుంటామని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల యాజమాన్యాలు, సేవసంస్థల నిర్వాహకులు, యువజన సంఘాల నాయకులు, సుమారు 250 మంది వాకర్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొని వారి అభ్యర్థిత్వాన్ని తెలిపి ముందస్తుగా అభినందనలు తెలియజేశారు.

# విద్యుత్ ఉప కేంద్రం ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో శనివారం రోజున తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 132/33 విద్యుత్ ఉపకేంద్రం 12 ఎకరాల భూమిలో 20 కోట్ల నిధులతో పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్షతో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కన్ సింగ్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చీఫ్ ఇంజనీర్ జై పాపారావు, ఎస్ఈ, ఓఎంసి శ్రీనివాస్, ఎస్ఈ సివిల్ టీవీ రావు, ఈఈ కన్స్ట్రక్షన్ కె.హనుమయ్య, ఏడి గజేందర్, డిఈలు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు శాశ్వత ఉపాధికి అవకాశాలు

మొదటి పేజి తరువాయి...



శనివారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కార్మికులకు పెట్టిన బకాయిలను సైతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. నేతన్నలకు ఉపాది కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు వారికి శాశ్వతంగా పని కల్పించే విదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నేతన్నల కోసం 8 కోట్ల మీటర్ల బట్టతో చీరలకు ప్రభుత్వం నుంచి ఆర్డర్లు ఇస్తామని సిఎం ఇప్పటికే ప్రకటించడం జరిగిందన్నారు. నేతన్నలు సిరిసిల్లలో అనేక అద్బుతాలు సృష్టిస్తున్నారని ఆధునిక యంత్రాలు తెచ్చి వారికి చేతినిండా పని కల్పిస్తామన్నారు. సిరిసిల్లలో పద్మశాలీలకు మొదటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వాలు అండగా ఉన్నాయని వారికి లబ్ది జరిగిందంటే కేవలం కాంగ్రెస్‌తోనేనని పెర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అంత్యోదయ కార్డులను బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందని కుటిల నీతితో విద్యుత్ సబ్సీడిని కూడ తీసివేసిందని ఆరోపించారు. సిరిసిల్లలో యారన్ బ్యాంకును ఏర్పాటు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన చీరలు దిష్టిబొమ్మలకు వాడుకున్నారని తమ ప్రభుత్వం నాణ్యతో కూడిన చీరలను సంవత్సరానికి రెండు ఇవ్వడం జరుగుతుందన్నారు. డిల్లీలో మకాం వేసిన కెటిఆర్, హరీష్‌రావులు కవిత బెయిల్ కోసం చేయని ప్రయత్నం లేదని తెలిపారు. కవితకు బెయిల్ వచ్చినంత మాత్రాన నిర్ధోషిగా కోర్టు నిర్ధారించలేదన్నారు. అరికపూడి గాంధీ ఇప్పటికీ బిఆర్ఎస్‌లోనే ఉన్నారని ఆయనకు పిఏసి పదవి ఇస్తే ఆ నాయకులు జీర్ణించుకోవడం లేదని విమర్శించారు. నేతన్నలకు చేతినిండా పని కల్పించాలనే సంకల్పంతో తాము ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, ఆకునూరి బాలరాజు, అన్నల్‌దాస్ బాను, తాటిపాముల దామోదర్, వంతడుపుల రాము పాల్గొన్నారు.

# ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి రాజశేఖర్‌గౌడ్

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గల నర్మదా నదిని దర్శించుకొని ఓంకారేశ్వర్ జ్యోతిర్లింగానికి దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించిన మాజీ మంత్రి మొదటి ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ జి.రాజేష్‌గౌడ్ కుటుంబ సమేతం గా దర్శించుకున్నారు.

